ANDHRA JYOTI, VIJAYAWADA. Regd. No. H 543

ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షా ఫలితాల అనుబంధంతో ఉదయం ★★★

Telephones: 74212, 74343

ఘంటు చుట్టలు
శ్రేష్ఠమైనవి.
ఎందుకంటె ఇవి ఇతర చుట్టలవలె మీ అమూల్యమైన లాలాజలం అనే ఉమ్మిని విస్తారంగా బయటకు పోనీయక మీ జీర్ణశక్తికి తోడ్పడును.
Depot N.H.R. Nagar 4Lane, GUNTUR
రేవతి టుబాకో కంపెనీ, గౌలిగూడ, హైదరాబాద్ (A. P.)

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

122646




సంపుటి 13 :: సంచిక 10 | విజయవాడ, జులై 10, 1972 సోమవారం | 12 పేజీలు :: 20 పైసలు (Inclusive of Excise Duty)

# సిమ్లా ఒప్పందానికి పాకిస్తాన్ అధికారపక్షం ఆమోదం

## శ్రీ భుట్టో అధ్యక్షతన జరిగిన పీపుల్స్ పార్టీ కార్యవర్గం తీర్మానం

**ఆంధ్రజ్యోతి**

**ఆంధ్రప్రదేశ్ అగ్నిబాధితుల సహాయ నిధి**

సమయంలో జరిగిందే సహాయం

ఆపదలో ఆదుకున్నదే అమృతహస్తం

దయచేసి మీ విరాళాలు మాద్వారా వెంటనే అందజేయండి

## ఒడంబడిక ధ్రువీకరణకు నేడే పాక్ నేషనల్ అసెంబ్లీ సమావేశం

రావల్పిండి, జులై 9 —

సిమ్లాలో గత సోమవారంనాడు ప్రెసిడెంట్ భుట్టో, ఇండియా ప్రధాని శ్రీమతి గాంధి సంతకాలు చేసిన ఒప్పందాన్ని పాకిస్తాన్ అధికార పీపుల్స్ పార్టీ నిన్న పూర్తిగా ఆమోదించింది.

పార్టీ కేంద్ర కమిటీ ఎనిమిదిగంటలపాటు సమావేశమై చర్చించి ఆ ఒప్పందంపట్ల తన ఆమోదాన్ని తెలియజేసింది.

సమావేశానికి పార్టీ ఛైర్మన్ శ్రీ భుట్టో అధ్యక్షత వహించారు.

పాకిస్తాన్ నేషనల్ అసెంబ్లీ రేపు ఇక్కడ జరిగే ప్రత్యేక సమావేశంలో ఇందువల్ల ఆ ఒప్పందాన్ని ఆమోదింపజేయడానికి వీలుకలుగుతుంది.

పార్టీ కేంద్ర కమిటీ సమావేశం అనంతరం విడుదలచేసిన ఒక ప్రకటనలో, భారతదేశం వెళ్ళబోయేముందు తాను ప్రకటించిన ప్రధాన సూత్రాలకు ప్రెసిడెంట్ కట్టుబడి వున్నందుకు" కమిటీ తమ హర్షం వెలిబుచ్చింది. సిమ్లా ఒప్పందాన్ని పూర్తిగా ఆమోదించినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

33 మంది పోలీసులు గాయపడ్డారని వారిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా వుందని అధికార ప్రతినిధి చెప్పారు.

అనేక కార్లు, బస్సులు, దుకాణాలు, ప్రభుత్వ భవనాలపైన, ఇళ్ళపైన ప్రదర్శకులు దాడులుచేసి నిప్పంటించినట్టు ఆ రేడియో తెలియజేసింది.

హైదరాబాద్‌లోని లతీఫాబాద్ పోలీస్ స్టేషన్‌పై దాడిచేయడానికి ప్రదర్శకులు అనేకసార్లు ప్రయత్నించారు.

60 మందిని అరెస్టు చేసినట్టు, హైదరాబాద్ జిల్లాలో పదిహేను రోజులపాటు 144వ సెక్షన్ విధించినట్టు రేడియో పాకిస్తాన్ తెలియజేసింది.

ఉరుదూభాషను ఏ విధంగాను అగౌరవపరచే ఉద్దేశం ప్రభుత్వానికి లేదని సింధు ముఖ్యమంత్రి శ్రీ ముంతాజ్ అలీ భుట్టో ప్రకటించారు.

కరాచీలో జరిగిన దౌర్జన్య సంఘటనల పట్ల ఆయన గాఢ విచారాన్ని తెలియజేశారు.

### శ్రీ భషానీకి భుట్టో ఆహ్వానం

బెంగాలీలకు ఎలాంటి హక్కులు కలిగిస్తున్నామో పరిశీలించడానికి పాకిస్తాను రావలసిందని బంగ్లాదేశ్ నేషనల్ అవామీ పార్టీ నాయకుడు మౌలానా భషానీని ప్రెసిడెంట్ భుట్టో ఆహ్వానించినట్టు నిన్న ఇక్కడ చేసిన ప్రభుత్వ ప్రకటనను బట్టి తెలుస్తున్నది.

పాకిస్తాన్, బంగ్లాదేశ్ మధ్య మంచి సంబంధాలు ఉండాలని తమ ప్రభుత్వం కోర్కెయని శ్రీ భుట్టో పునరుద్ఘాటించినట్టు కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ భుట్టో విమానం ఉండగా శ్రీ భషానీ కేబుల్ ద్వారా పంపించిన సందేశానికి ప్రెసిడెంట్ ఇచ్చిన సమాధానంలో పై విషయం తెలియజేశారు.

బంగ్లాదేశ్‌ను గుర్తించి, పాకిస్తాన్‌లో నిర్బంధించబడిన అమాయకులైన అయిదు లక్షలమంది బెంగాలీలను విడుదల చేయమని ఆ సందేశంలో శ్రీ భషానీ కోరారు. బంగ్లాదేశ్, పాకిస్తాన్ మధ్య సంబంధాలు మెరుగుపరచడానికి ప్రయత్నించవలసిందని కూడా ఆయన శ్రీ భుట్టోను కోరారు.

### సింధు ప్రజలకు శ్రీ భుట్టో విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జులై 9 — సింధు భాషా ఆందోళనను విరమించవలసిందని పాకిస్తాన్ ప్రెసిడెంట్ శ్రీ భుట్టో నిన్న సాయంత్రం విజ్ఞప్తి చేశారు.

భాషా సమస్యను గురించి చర్చించడానికి జులై 10 వతేదీన తనను రావల్పిండిలో కలుసుకోవలసినదని సింధురాష్ట్ర ప్రతినిధులను ఆయన రేడియోద్వారా ఆహ్వానించారు.

### సైనిక ఓటమిపై విచారణ నివేదిక

న్యూఢిల్లీ, జులై 9 — 1971 డిసెంబరులో ఇండియాతో జరిగిన యుద్ధంలో పాకిస్తాన సైనిక ఓటమిపై న్యాయ విచారణ నివేదికపై పాకిస్తాన ప్రధాన న్యాయమూర్తి శ్రీ హమీదుర్ రహమాన్ నిన్న లాహోర్‌లో సంతకంచేసినట్టు రేడియో పాకిస్తాన్ ప్రసారంచేసింది.

ఆ నివేదిక ఎనిమిది వేల టైపు పేజీలు ఉన్నట్టు కూడా ఆ రేడియో తెలియజేసింది.

అయితే, ఆ నివేదికలోని వివరాలను వెల్లడించలేదు.

### కరాచీలో ప్రశాంతి

న్యూఢిల్లీ, జులై 9 — అయిదుగురికి మించి గుమిగూడరాదని, ఆయుధాలు ధరించరాదని నిన్న నిషేధాజ్ఞలు జారీచేయడంతో, కరాచీ పరిస్థితి పూర్తిగా అదుపులో వుందని స్థానిక అధికారి చెప్పినట్టు రేడియో పాకిస్తాన్ నేటి ఉదయం ప్రసారం చేసింది.

### మృతుల సంఖ్య నాలుగుకు పెరుగుదల

ప్రదర్శకులకు పోలీసులకు మధ్య నిన్న జరిగిన సంఘర్షణలలో మృతుల సంఖ్య నాలుగింటికి పెరిగింది.

### సిమ్లా సంధిపట్ల బ్రాంట్ సంతృప్తి

న్యూఢిల్లీ, జులై 9 — ఇండో-పాకిస్తాన్ ఒప్పందంపట్ల పశ్చిమ జర్మన్ ఛాన్సలర్ విల్లీబ్రాంట్ సంతృప్తి ప్రకటించారు. ఇది "ఉపఖండంలో ఉద్రిక్తతలు తొలగి సన్నిహిత సహకారానికి దోహదం చేయగలదన్న ఆశాభావం ఆయన వ్యక్తంచేశారు.

నిన్న బాన్‌లో పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ ఆయన పై విధంగా వ్యాఖ్యానించారు.

## కరాచీలో తిరిగి అల్లర్లు

### ఆదివారం నాడు 10 మంది మృతి

కరాచీ జులై 9 — కరాచీలోని గోరిమార్ ప్రాంతంలో నేడు రెండు ప్రత్యర్థి వర్గాలమధ్య జరిగిన సంఘర్షణలో 10 మంది మరణించారు మరి 20 మంది గాయపడ్డారు.

ఉర్దూ భాష అభిమానులు ఊరేగింపు జరుపుతుండగా సింధీ భాష అభిమానులు కాల్పులు జరిపారు.

లియాఖతాబాద్, నజీమాబాద్, గోరిమార్, పాక్ ప్రాంతాలనుంచి పోలీసులను ఉపసంహరించి, శాంతి భద్రతలను కాపాడే బాధ్యతను సాయుధదళాలకు అప్పగించినట్టు కరాచీ జిల్లా మెజిస్ట్రేట్ ప్రకటించారు.

అల్లర్లు జరిగిన ప్రాంతంలో భారత కాలమాన ప్రకారం ఈ సాయంత్రం 5.30 గంటల నుంచి కర్ఫ్యూ విధించారు.

సింధ్ రాష్ట్రంలో సింధ్ భాషను కూడా అధికార భాషగాచేస్తూ ప్రభుత్వం గైకొన్న నిర్ణయంపై కరాచీలోని లియాఖతాబాద్ ప్రాంతంలో అల్లరి మూకలకు మధ్య స్వల్పమైన సంఘర్షణలు జరిగాయి.

ఆ ప్రాంతంలో పరిస్థితి ఇంకా ఉద్రిక్తంగావుంది, నగరంలో సైనికులు గస్తీ తిరుగుతున్నారు.

ఉర్దూకు మద్దతుగా నేటి నుంచి నిరవధికంగా సమ్మె చేయాలని కార్మిక సంఘాలన్నీ నిర్ణయించాయి.

**లోకంతీరు**

"ఆరోగ్య శాఖ మంత్రికి సాలార్ జంగ్ మ్యూజియం ఎందుకు అప్పగించారో ?"

"అందులో జరిగే దొంగతనాలు కూడా ఆరోగ్య శాఖ కిందికి వస్తాయేమో మరి !"

## నాగార్జున సాగర్ నీటి మట్టం పెరుగుదల

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

విజయపురి జులై 9 — నాగార్జునసాగర్ రిజర్వాయర్‌వద్ద నీటిమట్టం వేగంగా పెరుగుతున్నది. జులై ఆరవ తేదీన నీటిమట్టం 488 అడుగులు వుండగా నేడు 505 అడుగులు వుంది.

నీటిమట్టం 510 అడుగులకు పెరగగానే కాలువలకు నీరు వదలవలసిందని ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసింది.

## పడవ మునిగి 30 మంది మృతి

ఢాకా, జులై 9 — ఇక్కడికి 80 కిలోమీటర్ల దూరంలో వున్న కాళీగంగానదిలో ఒక పడవ తలక్రిందులై మునిగిపోయిన ఫలితంగా 30 మంది చనిపోయారు.

## "అలీన విధానం వాస్తవం, సహేతుకం"

### ఇటీవల ప్రపంచ పరిణామాలు నిరూపించినట్టు రాష్ట్రపతి గిరి, టిటోల సంయుక్త ప్రకటన

బ్రియోని, జులై 9 —

అలీన విధానం సబబైనదని, హేతుబద్ధమైనదని, కడచిన రెండు దశాబ్దాలుగా అలీన దేశాలు ఏ లక్ష్యసాధనకోసం పాటుబడుతున్నవో ఆ లక్ష్యం సబబైనదని ఇటీవల అంతర్జాతీయ సంబంధాలలో వచ్చిన పరిణామాలు ధృవపరిచాయని భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, యుగోస్లావియా ప్రెసిడెంట్ టిటో నేడొక సంయుక్త ప్రకటనలో స్పష్టంచేశారు.

శ్రీ గిరి అయిదు రోజుల యుగోస్లావియా పర్యటన నేటితో ముగిసిన సందర్భంగా ఈ ప్రకటన విడుదలైంది.

ప్రపంచంలో పరస్పరం ఆధారపడేస్థితి పెరుగుతున్నందున, రాజకీయ, సాంస్కృతిక విజ్ఞానశాస్త్ర, సాంకేతికరంగాలలో ముఖ్యంగా ఉమ్మడి ప్రయోజనాల రక్షణకోసం సంఘీభావం పునాదులు పటిష్ఠం చేసుకోవడానికి పరస్పరం సహకారం అలీనదేశాలకు ఎంతో అవసరమవుతున్నదని వీరు ప్రకటనలో పేర్కొన్నారు.

అలీన విధానం ప్రకటిత సూత్రాలకు కట్టుబడివుండే దేశాలన్నింటిని ఉత్తరోత్తరా జరిగే అలీన దేశాల సభలకు ఆహ్వానించాలని ఉభయ నాయకులు అంగీకరించారు.

### శ్రీ గిరి ప్రసంగం

నిన్న రాత్రి టిటో ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ రాష్ట్రపతి శ్రీ గిరి, కడచిన సంవత్సరం ఎదుర్కొన్న సవాళ్ళనుంచి ఇండియా మరింత బలపడినదని అన్నారు.

### నికోసియాకు గిరి ప్రయాణం

యుగోస్లావియా పర్యటన ముగించుకొని శ్రీ గిరి నికోసియాకు నేటి ఉదయం బయలుదేరి వెళ్ళారు. అక్కడి నుంచి ఆయన కాబూల్ వెళతారు.

## మద్రాసులో బ్రహ్మాండమైన ఊరేగింపు

మద్రాసు, జులై 9 — జులై అయిదవ తేదీన తమిళనాడు బంద్ సందర్భంగా జరిగిన పోలీసు కాల్పులలో మరణించినవారి పట్ల సంతాప సూచకంగా నేటి సాయంత్రం ఇక్కడ బ్రహ్మాండమైన ఊరేగింపు జరిగింది.

మద్రాసు నగరంలో ఇంతకు ముందెన్నడూ జరగనంతటి బ్రహ్మాండమైన ఈ ఊరేగింపును వ్యవసాయదారుల కార్యాచరణ సమితి నిర్వహించింది.

వందల కొద్ది ట్రక్కులలో వేలాది ప్రదర్శకులు నల్లటి బ్యాడ్జీలు ధరించి ఈ ఊరేగింపులో పాల్గొన్నారు. తేనాంపేట కాంగ్రెస్ మైదానంనుంచి మెరీనావరకు నాలుగు మైళ్ళ పొడవునా మౌనంగా ఈ ఊరేగింపు సాగింది.

(మిగతా 3వ పేజీలో)

## హైదరాబాద్ సమీపాన విత్తనాల క్షేత్రం ఏర్పాటు

### భూమిసేకరణ విషయమై మంత్రి కాకానితో సీడ్స్ కార్పొరేషన్ అధ్యక్షుని చర్చలు

### ఆంధ్రప్రదేశ్‌లో మేలురకం విత్తనాల కొనుగోలుకు ఏడాదికి కోటి రూపాయలు వెచ్చిస్తున్నట్టు ప్రకటన

"ఆంధ్రజ్యోతి" ప్రతినిధి హైదరాబాద్, జులై 9 —

జాతీయ విత్తనాల సంస్థ వారు దేశం మొత్తంమీద నెలకొల్పనున్న మూడు విత్తనాల క్షేత్రాలలో ఒకదానిని హైదరాబాద్ పరిసరాలలో నెలకొల్పనున్నట్టు తెలుస్తున్నది.

ఆంధ్రప్రదేశ్‌లో మేలురకం విత్తనాల కొనుగోలుకు ఏడాదికి కోటి రూపాయలు వెచ్చిస్తున్నట్టు జాతీయ విత్తనాల సంస్థ ఒక ప్రకటనలో తెలియజేసింది.

ఈ మూడింటి ఏర్పాటుకు 76.70 లక్షల రూపాయల వ్యయం కాగలదు. ఈ ఖర్చును సమితి సహాయ సంస్థసహాయంగా ఇస్తుంది.

నగర పరిసరాలలో 25 ఎకరాల భూమిని సేకరించడానికి జాతీయ విత్తనాల సంస్థ అధ్యక్షుడు శ్రీ దేవరావు, శ్రీ ఎస్ పాటిల్ రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నంతో చర్చలు జరిపారు.

ఈ కొత్త పథకం క్రింద కూరగాయల విత్తనాల అభివృద్ధికి హైదరాబాద్ అనువైన ప్రాంతమని శ్రీ పాటిల్ రాష్ట్ర వ్యవసాయ మంత్రికి తెలియజేశారు.

మిగతా రెండు క్షేత్రాలను ఢిల్లీ, మైసూర్‌లలో ఏర్పాటు చేస్తారు.

హిమాచలప్రదేశ్, జమ్మూ శీతోష్ణస్థితికి సరిపడే విత్తనాలను ఇక్కడ అభివృద్ధి చేయడం జరుగుతుంది.

### మేలురకం విత్తనాల కొనుగోలుకు కోటిరూపాయలు

ఆంధ్రప్రదేశ్‌లో మేలురకం విత్తనాల కొనుగోలుకు సంవత్సరానికి కోటి రూపాయలు వెచ్చిస్తున్నట్టు జాతీయ విత్తనాల సంస్థ నేడొక ప్రకటన విడుదలచేసింది. రాష్ట్రంలో కేవలం విత్తనాల ఉత్పత్తికి ఎనిమిదివేల నుంచి పదివేల ఎకరాలు ఉపయోగిస్తున్నారు.

జాతీయ విత్తనాల సంస్థచే స్వయంగా విత్తనాల ఉత్పత్తికి కర్నూలు జిల్లా నందికొట్కూరులో 500 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వంనుంచి దీర్ఘకాలిక కౌలుకు తీసుకోవడం జరిగింది.

అన్నిరకాల విత్తనాలు ఇక్కడ ఉత్పత్తి చేయడం జరుగుతుంది.

ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మైసూర్, కేరళ రాష్ట్రాలకు విత్తనాలు సరఫరా చేయడానికి వీలుగా, హైదరాబాద్‌లో ఒక వాణిజ్య శాఖ ఏర్పాటు చేయడం జరిగింది.

## గోదావరి నదికి వరద నీరు

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, జులై 9 — ధవళేశ్వరం ఆనకట్టవద్ద క్రెస్టుపై నీటిమట్టం 9.8 అడుగులకు, ఇక్కడి గోదావరి రైలు వంతెనక్రింద నీటిమట్టం 56.5 అడుగులకు చేరినందున గోదావరి నదిలో రాజమండ్రి నుంచి ఎగువ ప్రాంతాలకు లాంచీలు నడపడాన్ని నిషేధిస్తూ సబ్-డివిజనల్ మేజిస్ట్రేటు, ఇన్‌చార్జి సబ్-కలెక్టరు శ్రీ జె. ఎన్. రాజేంద్రరావు ఉత్తర్వులు జారీచేశారు.

## స్కూల్సులో క్రమశిక్షణ లోపం, విద్యార్థులలో నిర్లక్ష్యం

### డిటెన్షన్ రద్దుతో ప్రబలినట్టు హైదరాబాద్‌లో హెడ్‌మాష్టర్ల సమావేశం అభిప్రాయం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 9 —

ఏడు, పది తరగతులు మినహా మిగిలిన క్లాసులలో డిటెన్షన్ పద్ధతి రద్దు విద్యార్థులలో నిర్లక్ష్యం, పాఠశాలలలో క్రమశిక్షణా రాహిత్యానికి దారితీసింది.

ఆల్ సెయింట్స్ హైస్కూలులో కడచిన శుక్రవారం ఎయిడెడ్ ప్రయివేటు హైస్కూలు హెడ్‌మాస్టర్ల సమావేశం జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న హెడ్‌మాస్టర్లు అలా అభిప్రాయపడ్డారు.

విద్యాశాఖ ఇటీవల ఏర్పాటు చేసిన ప్రాంతీయ విద్యాశాఖాధికారుల సమావేశంలో కొన్ని నిర్ణయం ప్రకారం పాఠశాలల వార్షిక పరీక్షలను నిర్ణయించడానికి ఈ సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. జె. సోమసుందరం అధ్యక్షత వహించారు.

ఉపాధ్యాయులు నిర్వహించవలసిన పాత్ర, కర్తవ్యం బాధ్యతలు, పర్యవేక్షణ, తదితర విద్యార్థులు రికార్డులు ప్రాసెస్ చేయడంతోపాటు ప్రతి పాఠశాలలోను విద్యకు ప్రాధాన్యత ఉగ్గడిస్తూ విధులు రూపొందించవలసిన అవశ్యకతను ఆయన వివరించారు.

సిబ్బందిపట్ల సానుభూతితో వ్యవహరించాలని డి. ఇ. ఓ. హెడ్‌మాస్టర్లను ఆదేశించారు.

డి.ఇ.ఓ. ఆఫీసులో వ్యవహారాలను సత్వరంగా పరిష్కరించడానికి గాను తమ

(మిగతా 3వ పేజీలో)

## వంతెనదూలాల క్రింద ఏడ్గురి మృతి

### లక్నోలో దుర్ఘటన

లక్నో, జులై 9 — లక్నోలో గోమతి నదిపైనగల మంకీ బ్రిడ్జి దూలాలను పడగొట్టడానికి నేటి సాయంత్రం డైనమైట్ పెట్టినపుడు కనీసం ఏడుగురు చనిపోయినట్టు భావిస్తున్నారు.

కూలీలపనిని తనిఖీచేస్తున్న కంట్రాక్టరు కూడా గల్లంతు అయినట్టు ప్రాథమిక సమాచారంవల్ల తెలుస్తున్నది.

ఎంతమంది చనిపోయింది ఖచ్చితంగా తెలియదని పోలీసు కంట్రోలు రూము తెలియజేసింది.

శిథిలాలనుంచి ఇంతవరకు ఎనిమిది మందిని రక్షించి ఆసుపత్రిలో చేర్చారు.

గుడ్‌మార్నింగ్

మీరుకూడా టీ త్రాగండి

"అశోక్ స్టోర్సు"



బీసెంటురోడు, విజయవాడవారు తెలియజేయుసంతోషకరమైనవార్త

ఈ రోజునుండి ఆషాఢమాసం తగ్గింపుధరలు ప్రారంభము అని తెలియజేస్తున్నాము. ప్రతిసంవత్సరం వలెనె ఈసారి కూడా చాలారకముల వస్త్రములపై 10% నుండి 50% వరకు తగ్గింపు ఇవ్వబడును. ఈ సదవకాశమును జారవిడువక ముందుగా వచ్చి మంచిరకాలను ఎన్నుకోండి. సరుకు వున్నంతవరకు మాత్రమే ఈ తగ్గింపు ఇవ్వబడును. ఇటువంటి అవకాశము సంవత్సరానికి ఒకసారి మాత్రమే వచ్చును.

వరా:- రెడీమేడ్ గౌనులుకూడా తగ్గింపు ధరలకు లభించును.



# జనవాక్యం

## కాజ, చినకాకాని గ్రామాలలో ఆర్. టి. సి. బస్సులు ఆగక ప్రయాణీకుల ఇక్కట్లు

కాజ, చినకాకాని గ్రామాలు గుంటూరు-విజయవాడ బస్సురూటు 10, 11 మైళ్ళలో వున్నాయి. మొత్తం పది వేల జనాభా ప్రాంతం. రైలు సౌకర్యంకాని, ప్రయివేటు బస్సులుకాని లేని గ్రామాలు. ప్రజలు పట్టణాలకు వెళ్ళటం తప్పనిసరి. విద్యార్థులు, పొగాకు కార్మికులు, మెకానికల్ వర్కర్లు, నూలుమిల్లు కార్మికులు, పాలు బేరగాళ్ళు, కొట్లు ఇతర వ్యాపారాల నిమిత్తం వెళ్ళేవారు అందరు ఆర్. టి. సి. బస్సులపైనే ఆధారపడవలసి వున్నది.

ఇంతకుముందు వున్న రైల్వేస్టేషన్ కాజ హాల్టును సంవత్సరానికి 11 వేల నష్టం వస్తున్నదనే సాకుతో రైల్వేవారు ఎత్తివేశారు.

రైల్వే హాల్టు ఎత్తివేసిన తరువాత ఇటీవల ఆర్.టి.సి. వారు పోటుపుపేరుతో ప్రవేశపెట్టిన బస్సుల రాకపోకల విధాన సవరణ తరువాత కాజ, చినకాకాని ప్రజలకేకాక, కొన్ని గ్రామాలవారికి గుంటూరు వెళ్ళటానికి, మరి కొన్ని గ్రామాలవారికి విజయవాడ వెళ్ళటానికి ఇబ్బంది ఎక్కువయింది. బస్సుకోసం గంటల తరబడి కూర్చోవటం అలవాటయిపోయింది. విసుగుచెంది ఆ రోజుకు ప్రయాణం వాయిదా వేసుకోవటం కూడా జరుగుతుంది. మంగళగిరి వెళ్ళి బస్సు ఎక్కేవారు కొందరు, కొప్పురావూరు, నంబూరు స్టేషన్లకు రిక్షాల మీద, కాలినడకన వెళ్ళి సిటీ బస్సులు ఎక్కేవారు—ఇలా నానా యాతనలతో ప్రయాణాలను సాగించవలసి వస్తున్నది.

గుంటూరు-విజయవాడ మెయిన్ రూటులో వుండి బస్సులు ఆగడం లేదంటే హాస్యాస్పదమైన విషయంగా తయారయినది.

రాకపోకల సవరణకు ముందు గుంటూరు-విజయవాడ మధ్య పది ఆర్డినరీ బస్సులు 50 ట్రిప్పులు తిరిగేవి. ఆరు ఫాస్ట్ ప్యాసింజరు బండ్లు 20 ట్రిప్పులు తిరిగేవి. ఇప్పుడు ఎనిమిది ఆర్డినరీ బస్సులు 40 ట్రిప్పులు తిరుగుతున్నాయి. ఎనిమిది ఫాస్ట్ ప్యాసింజరు బండ్లు 48 ట్రిప్పులు తిరుగుతున్నాయి. ఫాస్ట్ పాసింజరు బండ్లు మంగళగిరిలో వినా మధ్యలో ఎక్కడా ఆగవు.

బస్సులను పెంచకుండా ఆర్డినరీ బస్సులను తగ్గించి రెండు ఫాస్టుప్యాసింజరు బండ్లుగా మార్చారు. ఈ కొత్త పద్ధతివలన విజయవాడ-గుంటూరు డైరెక్టు ప్రయాణీకులకు ఇబ్బంది తక్కువేమోకాని, కొంతవరకు మంగళగిరి ప్రయాణీకులకు ఇబ్బంది తక్కువేమో కాని తతిమ్మా గ్రామాల ప్రయాణీకులందరు ఎక్కువ ఇబ్బందికి గురవుతున్నారు.

ఆర్డినరీ బస్సులు తగ్గటంవలన తాడేపల్లి, వుండవల్లి, డోలాసనగర్, నిమ్మగడ్డవారిపాలెం, చినకాకాని, కాజ గ్రామాల నుంచి గుంటూరువైపు వెళ్ళడానికి ఇబ్బందిగా వుంటున్నది. అగతవరప్పాడు, పెదకాకాని, కొప్పురావూరు, నంబూరు, తంతేరు నుంచి విజయవాడ వైపు వెళ్ళడానికి ఇబ్బందిగా వుంటున్నది.

ప్రయివేటు బస్సులు, రైళ్ళ సౌకర్యం రెండులేని కాజ, చినకాకాని గ్రామాల ప్రజలు గుంటూరు విజయవాడ రెండు వైపులకు వెళ్ళడానికి ఇబ్బందిపడుతున్నారు.

గతంలో వలెనే ఆర్డినరీ బస్సులను పదికి పెంచి 50 ట్రిప్పులు వేయవలసి వున్నది. ఫాస్ట్ ప్యాసింజరు బండ్లను విజయవాడ వెళ్ళేటప్పుడు పెదకాకానిలోను, గుంటూరు వెళ్ళేటప్పుడు చినకాకాని, కాజ గ్రామాలలో కూడా ఆపవలసి వున్నది.

మంగళగిరి 30 వేల జనాభా కలది. ప్రయివేటు బస్సుల మీద మంగళగిరికి చుట్టుపక్కల గ్రామాలనుంచి చేరతారు. వీరంతా గుంటూరు, విజయవాడ వెళ్ళటానికి చాలా ఇబ్బంది. ఇతర డిపోల బండ్లు అన్నీ మంగళగిరిలో తప్పక ఆగేట్టుగా చేయవలసి వున్నది.

సింహాద్రి శివారెడ్డి,
కాజ గుంటూరు జిల్లా

## దేవరంపాడు: ప్రకాశంగారు

దేవరంపాడు ప్రకాశం జిల్లాలో వుంది. ఇది స్వాతంత్ర్య పోరాటంలో చాలా ప్రాధాన్యత వహించినది. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, త్యాగశీలి నిష్కళంక దేశభక్తులు అయిన కీర్తిశేషులు శ్రీ పాగి విజయరామరాజు గారిది ఈ ఊరే.

"ఆంధ్రకేసరి టంగుటూరి ప్రకాశం పంతులుగారు ఈ గ్రామాన్ని కేంద్ర స్థానంగా ఎన్నుకొని ఇక్కడి స్వాతంత్ర్య శిబిరాన్ని నిర్మించి అనేక ఉద్యమాలను నడిపారు. దీనినే 'ప్రకాశం శిబిరం' అంటారు. దీని ఎదుట విజయస్థూపం వున్నది. దీనిని డాక్టర్ రాజేంద్రప్రసాద్ గారు స్వాతంత్ర్య చిహ్నంగా ప్రతిష్ఠించారు. ప్రతి సంవత్సరం ఇక్కడ స్వాతంత్ర్య దినోత్సవం వేడుక జరుగుతుంటుంది.

ఇక్కడికి ఐదు మైళ్ళ దూరాన వున్న సముద్రం వద్ద ఉప్పుసత్యాగ్రహం జరిగింది. అనేకమంది స్వాతంత్ర్య సంపాదనకు త్యాగం చేశారు. అనేకమంది నాయకులు ఈ గ్రామానికి వచ్చినారు.

ప్రకాశం శతజయంతి సందర్భంగా ప్రభుత్వంవారు ఈ గ్రామాన్ని గుర్తించి, అభివృద్ధి చేయగలరనే ఆశిస్తున్నాను.

ఈవూరుకు రోడ్డులేదు. విద్యుచ్ఛక్తిగాని, మంచినీటి వసతిగాని లేదు. గ్రామస్థులు ఆర్థిక స్తోమతు లేనివారు. ప్రాథమిక పాఠశాలకు సొంత భవనం లేదు. ఇది తల్లి గ్రామం, దీనికింద ఏడు గ్రామాలున్నాయి.

నిర్మాణంలో వున్న ఆంధ్రకేసరి గ్రంథాలయ భవనం ఆర్థిక సహాయంలేక సగంలో ఆగిపోయింది.

ప్రభుత్వంవారు ఈ గ్రామానికి రోడ్డు, విద్యుచ్ఛక్తి, మంచినీటి, ఆరోగ్య, ఉన్నతవిద్యా సౌకర్యాలను వెంటనే కల్పించవలసి వున్నది. పాఠశాలకు భవనాన్ని నిర్మించి, ఇక్కడ ఉన్నత పాఠశాలను కూడా స్థాపించడం ఎంతైనా అవసరం. గ్రంథాలయ భవన నిర్మాణానికి ఆర్థికసహాయం అవసరం. ఏదైనా పరిశ్రమను నెలకొల్పి ప్రజలకు జీవనోపాధిని కల్పించవచ్చు.

సముద్ర తీరగ్రామమయిన గుండాయపాలెం వద్ద మత్స్య పరిశ్రమ కేంద్రాన్ని స్థాపించి, అక్కడగల మత్స్యపరిశ్రమను అభివృద్ధి పరచవచ్చు.

దేవరంపాడు గ్రామం మధ్యలో "ఆంధ్ర కేసరి" శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారి విగ్రహాన్ని స్థాపించడం ఎంతైనా అవసరం. ఈ గ్రామం చరిత్ర ప్రకాశంగారి దేశభక్తిని ఎప్పుడు స్మరణకు తేగలదు.

డాక్టరు మంత్రి శేషగిరిరావు,
దేవరంపాడు, ప్రకాశం జిల్లా.

# డి. ఎమ్. కె. పరిపాలనలో తమిళనాడు

భారతదేశంలో తమిళనాడుకు ఒక ప్రత్యేకత వుంది. కేంద్రంలో అధికారంలోవున్న పార్టీ ఈ రాష్ట్రంలో అధికారంలో వున్నప్పుడూ ఇల్లు చక్కబెట్టుకున్నారు. మరొక పార్టీ—ఒక ప్రాంతీయ పార్టీ—అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా తమిళనాడు అభివృద్ధికి అంతరాయం కలగలేదు. కిందటి పార్లమెంటు మధ్యంతరపు ఎన్నికలలో అధికార కాంగ్రెస్‌కు ఇంకొక పార్టీ మీద ఆధారపడవలసిన అవసరంలేకుండా ప్రభుత్వం ఏర్పరచగల మెజారిటీ వచ్చినా, అంతవరకు కేంద్రంలో ఇందిర ప్రభుత్వాన్ని ఆదుకున్న పార్టీలలో ద్రావిడ మున్నేట్ర కళగం ఒకటి. తన అవసరం కేంద్ర ప్రభుత్వానికి కావలసి వచ్చినంతలో కేంద్ర ప్రభుత్వపు అవసరాన్ని ఉపయోగించుకుంది డి. యం. కె. ప్రభుత్వం. ప్రస్తుతం వారికి వీరి అవసరం లేకపోగా, వారికి, వీరికి చుక్కెదురయింది.

### అన్నాదురై విశిష్టత

1967 లో తమిళనాడు శాసనసభలో (అప్పుడు మద్రాసు) 40 స్థానాలలో ప్రతిపక్షంగా వున్న డి. యం. కె. హిందీ వ్యతిరేకోద్యమంతో విద్యార్థుల అండదండలతో ప్రభుత్వపక్షం అయిపోయింది. అతి సామాన్యుడు, అన్నివర్గాల ప్రేమకు పాత్రుడు, తమిళాంగ భాషలో దిట్ట, ఏ పరిస్థితులలో ఎవ్వరినీ నొప్పించని సజ్జనుడు అన్నాదురై 1967 లో డి. యం. కె. విజయానికి ప్రధాన కారకుడయ్యాడు. కాంగ్రెసును గద్దె దించాలనేది వృద్ధుడు రాజాజీ జీవితాశయమైనా, అందుకు డి. యం. కె.తో చేతులు కలపడానికి ఇష్టపడే వ్యక్తి కాదు రాజాజీ. అన్నాదురైలోని మంచితనానికి విరాడంబరతకు, తెలివి తేటలకు రాజాజీ ఆకర్షితుడై డి. యం. కె. తో తన స్వతంత్ర పార్టీకి ఎన్నికల ఒప్పందం కుదిర్చి, కాంగ్రెస్ ఆట కట్టించారు. అన్నాదురై తన పార్లమెంట్ సభ్యత్వానికి రాజీనామా చేసి శాసనసభలో డి. యం. కె. నాయకుడుగా ఏకగ్రీవంగా ఎన్నికయి ప్రభుత్వాన్ని ఏర్పరచారు. కడమై (డ్యూటీ), కణ్ణియమ్ (డిగ్నిటీ), కట్టుపాడు (డిసిప్లిన్) డి. యం. కె. లక్ష్యాలుగా పేర్కొన్నాడు అన్నాదురై. రెండు సంవత్సరాలు ముఖ్యమంత్రి పదవిలో వుండి అందరి అభిమానం సంపాదించిన అన్నాదురై అకాలమరణం పొందాడు. ఆయన మరణాన్ని ఒక ప్రముఖ పత్రిక డి. యం. కె. సూర్యుని అస్తమయంగా పేర్కొన్నది.

అన్నాదురై మరణంతో డి. యం. కె. పార్టీలో అంతః కలహాలు తలెత్తాయి. కరుణానిధి, నెడుంజెళియన్‌ల మధ్య స్పర్థ వెలుగులోకి వచ్చింది. కరుణానిధి ముఖ్యమంత్రి అయ్యాడు. భారతదేశపు రాజకీయవేత్తలలో అత్యంత చతురుడుగాను, అపర చాణుక్యుడుగాను కరుణానిధిని పేర్కొనాలి.

రాష్ట్రపతి ఎన్నికలలో రెండుగా చీలిపోయింది కాంగ్రెస్. "కింగ్ మేకర్" కామరాజ్‌కు ఢిల్లీలో స్థానం లేకపోయినా తమిళనాడులో ఆయనది తిరుగులేని శక్తి. 1972 సాధారణ ఎన్నికలలో అధికార కాంగ్రెస్‌వల్లగాని, కామరాజ్ వల్లగాని డి. యం. కె. కు ముప్పువాటిల్లవచ్చునని ముందుచూపుతో కరుణానిధి అధికార కాంగ్రెస్ అడుగు జాడలలో నడిచి తమిళనాడు శాసనసభను రద్దుపరచి, 1971 లోనే శాసనసభ ఎన్నికలు జరిపించారు.

1967లో డి.యం.కె.తో చేతులు కలిపిన రాజాజీ 1971లో డి.యం.కె. వ్యతిరేకి అయ్యారు. కామరాజ్ సరసన చేరారు. పార్లమెంట్ ఎన్నికలలో డి యం కె, అధికార కాంగ్రెస్‌కు కొన్ని స్థానాలు విడిచి, మంత్రి పదవుల ఆశించకుండా వుండగా, కుమార మంగళం లోకసభ సభ్యత్వం సంపాదించి కేంద్ర మంత్రులయ్యారు. రాజాజీ.

### మద్రాసు లేఖ

కామరాజ్‌ను డి.యం.కె. రూపురేఖలు చెరిపేస్తారని అనుకున్నప్పుడు, డి.యం.కె. కామరాజ్, రాజాజీల ఐక్యసంఘటనపై ఊహించని విజయం సాధించింది. ఒక్క కామరాజ్ మాటకు దక్షిణ భారతదేశం అంతటినుంచి సింగిల్ సీటు ఏకైక ప్రతినిధిగా లోకసభకు ఎన్నికయ్యారు.

శ్రీమతి గాంధికి డి.యం.కె.పై ఆధారపడవలసిన అవసరం తీరిపోయింది. ఈ రాజకీయ పరిస్థితులలో తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి "మానిలసుయాట్చి (కేంద్రంపై ఆధారపడకుండా రాష్ట్రాలకు స్వయంపాలనాధికారం) నినాదం లేవనెత్తారు. అన్నాదురై ముఖ్యమంత్రి అయిన వెంటనే డి. ఎం. కె. తన ఏకైక లక్ష్యంగా పేర్కొనే ప్రత్యేక ద్రావిడనాడుకు ఉద్వాసన చెప్పిందని ఇక్కడ గమనించాలి. కేంద్రప్రభుత్వం దగ్గర తన ఆటలు సాగవని కరుణానిధి తెలుసుకున్నాడు. తమిళనాడులో తన పార్టీ ప్రభుత్వాన్ని నెలకొల్పాలనే కోరిక ఇందిరాగాంధికి వుండకపోదు. కాని, కామరాజ్ అండదండలు లేకపోతే అధికార కాంగ్రెస్ డి. ఎం. కె. తో పోటీచేసి విజయం చేపట్టడం కలలోని విషయం. పాండిచ్చేరి శాసనసభ ఉప ఎన్నికలో డి. ఎం. కె. పరాజయం అధికార కాంగ్రెసుకు మంచి శకునం. ఈ ఉప ఎన్నికలతో పాత కాంగ్రెస్ అధికార కాంగ్రెసును బలపరచడం సిద్ధాంత భేదాలవల్లకాక వ్యక్తిగత ద్వేషాలవల్ల విడిపోయిన ఈ రెండు తిరిగి ఏకమయ్యే రోజు ఎంతో దూరంలో లేదనిపిస్తుంది.

ఇది తమిళనాడులో 1967 నుంచి నేటివరకు ఏ పరిశీలకుడైనా రంగుటద్దాలు పెట్టుకోకుండా చూస్తే కనపడే రాజకీయ పరిస్థితి. మరొక్క విషయం. డి. యం. కె. పరిపాలనలో వున్నా లేక ప్రతిపక్షంలో వున్నా తమిళనాడు అభివృద్ధికి మాత్రం లోటు జరగలేదు. ఇది తిరుగులేని సత్యం.

### ఇప్పటి పరిస్థితి

ఈ రాజకీయ సింహావలోకనం నుంచి ప్రస్తుత పరిస్థితిలోకి అడుగుపెడితే, తమిళనాడులో అంతా సవ్యంగా లేదని అనిపించకమానదు.

పారిశ్రామికంగా విశేష అభివృద్ధి సాధించిన తమిళనాడులో నేడు సింప్సన్ వంటి ప్రముఖ పారిశ్రామిక సంస్థలలో ఉత్పత్తి బాగా తగ్గిపోయింది. రెండు కార్మిక వర్గాల మధ్య అంతః కలహాలవల్ల సింప్సన్ సంస్థకే ముప్పు వచ్చే పరిస్థితి ఏర్పడింది. సింప్సన్ గ్రూప్‌లో అడిసన్, ఇండియా పిస్టన్స్, మెయిల్ పత్రిక, హిగ్గిన్ బాదమ్స్ మొదలైన వ్యాపార సంస్థలు వున్నాయి. ఏ రోజు తెరుస్తారో, ఏ రోజు మూస్తారో తెలియని అనిశ్చిత పరిస్థితులలో ఈ సంస్థలు పనిచేస్తున్నాయి. తమిళనాడులో పారిశ్రామిక వాతావరణంలో శాంతి లోపించిన విషయం సమగ్రంగా చర్చించుకోవలసిన విషయం.

### పత్రికలు

ఇక పత్రికలు: తెలుగు పత్రికలలోలేని వేడి తమిళ పత్రికలలో కనిపిస్తుంది. తెలుగుభాషలో వున్నంత తమిళభాషలో లేదు. తీవ్ర విమర్శలకు పత్రికలలో చోటు ఏర్పడినప్పుడు తమిళభాష స్థాయి కూడా కొంత దిగజారిపోతుంది. ఈ సందర్భంలో తెలుగు పత్రికలు జర్నలిజపు ఉత్తమ స్థాయిని కాపాడిన విషయం జ్ఞాపకం చేసుకోవచ్చు.

దాదాపు 95 సంవత్సరాలు వెలువడి, మహాకవి సుబ్రహ్మణ్య భారతి పనిచేసిన "స్వదేశ మిత్రన్" కొద్ది రోజుల క్రితమే ఆగిపోయింది. తమిళ దినపత్రికలలో అత్యున్నతమైన పత్రిక "స్వదేశ మిత్రన్" "దినమణి" నేటి ప్రముఖ పత్రిక. తమిళనాడు ప్రభుత్వంలో మంత్రి ఆదిత్యనార్‌కు చెందిన "దినతంతి" (డెయిలీ టెలిగ్రాఫ్). మాలై మురసు (ఈవినింగ్ న్యూస్) అత్యధిక ప్రచారంగల పత్రికలు. వీటిని అధికార పార్టీ పత్రికలకింద జమకట్టకోవచ్చు. తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి బావమరిది, పార్లమెంట్ సభ్యుడు మారన ఆధ్వర్యంలో వెలువడే "మురసొలి" (ఢంకా)ని అధికార పార్టీకి అధికార పత్రికగా పేర్కొనవచ్చు. శ్రీ రామస్వామి సంపాదకత్వంలో వెలువడే "నాత్తికం" (నాస్తికత్వం) డి ఎం. కె. కి పూర్తి వ్యతిరేకి. ఏన్నటివరకు డి. ఎం. కె. పార్టీ సభ్యులుగావుండి, మేయరు పదవిని నిర్వహించిన వేలూర్ నారాయణ్ నిర్వహణలో తమిళనాడు ముఖ్యమంత్రి కరుణానిధి ప్రారంభోత్సవంచేయగా వెలువడడం ప్రారంభించిన "అలై ఓసై" (కెరటాలధ్వని) అన్నివర్గాల పాఠకులను ఆకట్టుకున్న పత్రిక. ఇంకా ఏనాడు కూడా వినడని ఏ పార్టీకి చెందని పత్రిక. సింప్సన్ సంస్థలో చెలరేగిన కలవరం డి. యం. కె. పార్టీకి చెందిన ఒక కార్మికుని హత్యకు దారితీసింది. "అలై ఓసై" సాయంత్రం వెలువడే పత్రిక అవ్వటంతో ఈ వార్త ప్రచురించడానికి అవకాశం లభించలేదు. పర్యవసానం "అలై ఓసై" కార్యాలయం మీద, వేలూర్ నారాయణ మీద దాడి జరిగింది. పత్రికా ప్రపంచాన్ని కలవర పెట్టిన ప్రధాన సంఘటన ఇది.

ఇక మద్రాసు నుంచి వెలువడే తమిళ పత్రికలు కాక ఇతర భాషలవి. మద్రాసు నుంచి మూడు ఆంగ్ల దిన పత్రికలు వెలువడుతున్నాయి. తెలుగువారిచేత స్థాపింపబడి, భారత జాతీయ దినపత్రిక అయిన "హిందూ" ను డి. యం. కె. బ్లాకు లిస్టులో చేర్చింది. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ డి. యం. కె. అభిమానాన్ని కొంత పొందిన పత్రిక. సింప్సన్ సంస్థకు చెందిన "మెయిల్" మీద డి. యం. కె. ప్రభుత్వపు చూపు వుంది. తమిళంలో వుండే పత్రికలకు అత్యధిక ప్రచారం వుండటం, ఏ వర్గానికి చెందిన పాఠకులకు ఆ వర్గానికి చెందిన పత్రికలు వుండటం ఇక్కడి రాజకీయ వాతావరణం వేడిగా వుండడానికి కారణం.

ప్రస్తుతం డి. యం. కె. ప్రభుత్వానికి శాసనసభలో తిరుగులేని మెజారిటీ వుంది. పరిపాలనా యంత్రాంగాన్ని నిష్పక్షపాతంగా విమర్శించే పత్రికలు, ప్రభుత్వం తప్పు చేస్తే అంగీకరించి ప్రభుత్వం కళ్ళు తెరిపించగల ప్రజ తమిళనాడులో వున్నారు. అదే తమిళనాడు చేసుకున్న అదృష్టం.

—తాజీ ప్రసాద్

1972 జులై 10 సోమవారం
శ్రీ పరీధావినామ సంవత్సర జ్యేష్ఠ అమావాస్య
అమావాస్య: రా॥ 1-09 ఆర్ద్ర: సా॥ 4-29
వర్జ్యం: రా॥ 3-47 నుంచి 5-17 వరకు

1972 జులై 11 మంగళవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర ఆషాఢ శుద్ధ పాడ్యమి
పాడ్యమి: రా॥ 11-09 పునర్వసు: ప॥ 3-06
వర్జ్యం: రా॥ 10-49 నుంచి 12-27 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసోమా జ్యోతిర్గమయ"

## ఈజిప్టులో పురాతన కాలంనాటి గోరీలు

### కయిరో సమీపంలో త్రవ్వకాలలో ఇటీవల బయల్పడినవట

కయిరో, జులై 9—ఈజిప్టు పురాతత్వ శాస్త్రజ్ఞులు ఇటీవల దక్షిణ కయిరోలో మూడు పురాతన గోరీలను కనుగొన్నారట. వాటిలో ఒక గోరీ ఆరు వేల సంవత్సరాలకు ముందు కాలంనాటిదని డి. పి. ఎ. తెలియజేసింది.

పురాతన ఈజిప్టు చరిత్రలోని కొన్ని అధ్యాయాలను తిరిగి వ్రాయడానికి దోహదపడే ఈ శిథిలాలు ఇటీవల పురాతత్వ శాస్త్రవేత్తలు కనుగొన్న వాటిలో అత్యధిక ప్రాముఖ్యతగలవని ఈజిప్టు అధికార పత్రిక అల్ అహ్రామ్ నిన్న ప్రకటించింది.

మిగిలిన రెండు గోరీలు క్రీస్తుపూర్వం 3200-2080 మధ్యకాలంనాటివని ఆ రిపోర్టు తెలియజేసింది.

అదే ప్రాంతంలో మరిన్ని గోరీలను వెలికితీసే నిమిత్తం పురాతత్వ శాస్త్రవేత్తలు త్రవ్వకాలను కొనసాగిస్తున్నారు. ఈ ప్రదేశం సక్కారావద్ద గల ప్రముఖ పిరమిడ్ గ్రేట్ ఛియాప్స్‌కు 40 కిలోమీటర్ల ఉత్తరంగా వుంది.

రెండు వారాల కిందట త్రవ్వకాలలో ఫరావ్ మమ్మీలను కనుగొనడం జరిగింది

## దక్షిణ మధ్య రైల్వేలో ప్రయాణీకుల సదుపాయం

హైదరాబాద్, జులై 9—1972-73 లో ప్రయాణీకుల సదుపాయాల పెంపుదలకు దక్షిణ మధ్య రైల్వే 32 లక్షల రూపాయలు కేటాయించింది.

దానిలో 13 లక్షల రూపాయల మేరకు ఇప్పటికప్పుడే పనులు ప్రారంభమయ్యాయి.

# రాశిఫలం

10-7-1972 సోమవారం
1894 శక ఆషాఢ 19

రాహుకాలం: ఉ 7.00ల9.00, యమగండం: ప 10.30 ల 12.00 ల ఉ 3.00 ల 3.30 దుర్ముహూర్తం: ప 12.39 ల 1.31, పునదుర్ముహూర్తం మధ్యా 2.55 ల 4.07 తిథి: అమావాస్య రాత్రి 1.03, ఆర్ద్ర సాయం 4.31.

వర్షంతో గుమిగూడు గాలి, ధరలు నిలకడ చూపవు. విద్యారంభాలకు, నూతన వస్త్ర ఆభరణాల ఉపయోగానికి, నూతన వ్యాపారాలకు శుభం. ప్రయాణాలకు అశుభం. వైదిక కార్యాలు.

ఈనాడు జన్మించినవారు సంఘ సేవలో ప్రత్యేక శ్రద్ధ చూపుతారు. సంఘ సంస్కర్తగా రాణిస్తారు. అనేకులను సన్మార్గానికి త్రిప్పుతారు.

మేషరాశి: బంధువిరోధం. వృత్తి వుద్యోగాలలో సౌకర్యం. కుటుంబంలో శాంతి. వ్యాపారంలో భాగస్తులవలన సుఖం. వైదిక కార్యాలలో విజయం.

వృషభం: శరీర సౌఖ్యం తక్కువ. విద్యారంగంలో మాంద్యం. ఆస్తి సంబంధమైన వివాదంలో, వృత్తిలో, వుద్యోగంలో అధికారుల నిరాదరణ వ్యాపారంలో నష్టం.

మిథునం: కుటుంబసుఖం సామాన్యం. ప్రయాణం అనుకూలత. బిడ్డలవలన అశాంతి, భాగస్తులతో వివాదం. అధికారుల సఖ్యత, విద్యారంగంలో నిరుత్సాహం.

కటకం: కుటుంబంలో వివాదం, శరీరసౌఖ్యం తగ్గుతుంది. ప్రయాణం ఉపకరించదు. ఖర్చులు పెరుగుతాయి. అధికారుల సహకారం తగ్గుతుంది. బిడ్డలకు అనారోగ్యం. భాగస్తులతో వివాదం.

సింహం: సామాన్య ఫలం అధికం. శరీరసుఖం హెచ్చు. కుటుంబంలో శాంతి తగ్గదు. బిడ్డలవలన ఆనందం. స్పెక్యులేషన్, లాటరీలు లాభిస్తాయి. వృత్తి, ఉద్యోగాలలో సుఖం. హెచ్చు.

కన్య: ధనలోపం కనబడదు. కుటుంబ సుఖం సామాన్యం. వృత్తి, ఉద్యోగాలలో అధికారుల ఆదరణ. భాగస్తులతో సఖ్యత, మిశ్రమ ఫలం.

తుల: కుటుంబంలో అశాంతి, ప్రయాణం నిరుపయోగం, విద్యలో మాంద్యం, వృత్తిలో, ఉద్యోగంలో అధికారుల ఒత్తిడి. భాగస్తులతో సఖ్యత తగ్గుదల.

వృశ్చికం: ప్రయాణం నిరుపయోగం భాగస్తులతో వివాదం; వ్యాపారంలో నష్టం. సంతానానికి చిక్కులు, పాత బాకీలను రాబట్టుకొనడం, ప్రధాన సమస్యలను వాయిదావేయడం సుఖం.

ధనస్సు: ప్రయాణం నిరుపయోగం. బిడ్డలమీద అశాంతి. లాటరీలలో నష్టం భాగస్తులతో వివాదం. వ్యాపారంలో అననుకూలత.

మకరం: మిశ్రమఫలం అధికం. కొన్ని పనులలో మాత్రం సుఖం. వృత్తి, వ్యాపారాలలో అధికారుల సఖ్యత లభిస్తుంది. కుటుంబంలో శాంతి.

కుంభం: కుటుంబంలో శాంతి తక్కువ. ఆర్థిక చిక్కులు, విద్యలో మాంద్యం. భాగస్తులలో వివాదం, వ్యాపారంలో నష్టం.

మీనం: మిశ్రమఫలం హెచ్చు. అధికారుల సహకారం లేదు. వ్యవసాయం తగ్గుదల, బంధుమిత్రులతో వివాదాలు, నూతన ఆర్థిక వ్యవహారాలు చేయ కూడదు.

—చల్లావారు

## కొత్తగూడెం సమీపాన బొగ్గులారీ బోల్తా

### డ్రైవర్, క్లీనర్ ఆచూకీ తెలియని స్థితి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొత్తగూడెం, జులై 9— ఇక్కడికి ఎనిమిది మైళ్ళ దూరంలో అల్లిమెట్టపల్లివద్ద బొగ్గు తీసుకొనివస్తున్న ఒక లారీ మున్నేరు వాగును దాటుతూ తలక్రిందులుగా పడిపోయింది. లారీ డ్రైవరు, క్లీనరు ఆచూకీ తెలియడంలేదు.

ఇల్లెందు కాలరీలనుంచి కొత్తగూడెం థర్మల్ పవర్ స్టేషన్‌కు బొగ్గు తీసుకొని వస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

## బందరు సిటీబస్సు ప్రమాదంలో బాలుని మృతి

బందరు, జులై 9— మొన్న ఇక్కడ జరిగిన సిటీబస్సు ప్రమాదంలో 12 సంవత్సరాల పిల్లవాడు మరణించాడు.

బస్సు డ్రైవర్‌ను పోలీసులు కస్టడీలోనికి తీసుకున్నారు.

## తలగడదీవిలో అప్పర్ ప్రయిమరీ పాఠశాల

అవనిగడ్డ, జులై 9— దివి తాలూకా అవనిగడ్డ సమితికి చెందిన తలగడదీవి గ్రామంలో అప్పర్ ప్రయిమరీ పాఠశాలకు ఇటీవల అవనిగడ్డ పాఠశాలల డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ వి. రామారావు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంలో జరిగిన సభకు సమితి అధ్యక్షులు శ్రీ మండలి వెంకటస్వామి అధ్యక్షత వహించారు.

సభలో బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు శ్రీ మహమ్మద్ వై జల్లా మాట్లాడుతూ, రాకపోకలకు సరియైన మార్గాలు లేని గ్రామాలలో ఇటువంటి పాఠశాలలు ఎంతో అవసరమన్నారు. గ్రామ మునసబు శ్రీ ఎం. రామారావు మాట్లాడుతూ, విరాళాలివ్వడానికి ప్రజలు సిద్ధంగా వున్నారని పాఠశాల అభివృద్ధికి సహకారమివ్వగలమని వాగ్దానం చేశారు. గ్రామ సర్పంచ్ ఒక గోడ గడియారాన్ని బహూకరించగలమని ప్రకటించారు. కొంత మంది గ్రామ పెద్దలు మరికొన్ని అవసరాలను తీర్చుటకు వాగ్దానం చేశారు. ఆరవ తరగతివరకు గ్రామంలోనే చదివే ఏర్పాటు కలిగినందుకు ప్రజలు ఆనందపడుతున్నారు.

## కొణకంచి, భీమవరం, బెండపాడు ఉన్నత పాఠశాలల ఆదర్శం

బందరు జులై 9— 1972 ఏప్రిల్ నెలలో జరిగిన ఎస్.ఎస్.ఎల్.సి. పబ్లిక్ పరీక్షలో కృష్ణా జిల్లాకు చెందిన కొణకంచి భీమవరము బెండపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు నూటికి నూరు శాతం ఫలితాలు సాధించినట్లు తెలుస్తున్నది.

# జులై 13న తిరిగి పారిస్ శాంతి చర్చలు

## అమెరికా చిత్తశుద్ధితో పాల్గొంటే సుసాధ్యమని హనోయ్ ప్రకటన

### ఉత్తర వియత్నాంపై బాంబింగ్ నిలిపివేయాలని వందలాది ఫ్రెంచి మేధావుల విజ్ఞప్తి

టోక్యో, జులై 9

నిర్మాణాత్మక ధోరణిలో, చిత్తశుద్ధితో అమెరికన్లు చర్చలకు సిద్ధమైతే, ఉత్తర వియత్నాం ప్రతినిధులు అమెరికాతో "న్యాయమైన, హేతుబద్ధమైన" చర్చలు జులై 13 వ తేదీన పారిస్‌లో తిరిగి ప్రారంభించడానికి సిద్ధంగా వున్నట్లు ఉత్తర వియత్నాం విదేశాంగ మంత్రి గుయెన్ దీటిన్ ప్రకటించారు.

జపాన్ పత్రిక "మినిచి" హనోయ్ ప్రత్యేక విలేకరికిచ్చిన ఇంటర్వ్యూలో గుయెన్ దీటిన్ పైవిధంగా చెప్పారు.

ఈ ఇంటర్వ్యూ పాఠం టోక్యో పత్రిక మొదటి పేజీలో ప్రచురించింది

"అమెరికా నిర్మాణాత్మక ధోరణిలో చిత్తశుద్ధితో తిరిగి చర్చలు ప్రారంభించడానికి సిద్ధపడితే, న్యాయమైన, హేతుబద్ధమైన చర్చలు సాగగలవు" అని ఆయన అన్నారు. గుయెన్ దీటిన్ ఉత్తర వియత్నాం ఉపప్రధాని కూడా.

రష్యా, చైనాలతో అమెరికన్ ప్రెసిడెంట్ నిక్సన్ జరిపిన శిఖరాగ్ర చర్చల ప్రభావం హనోయ్‌పై ఏమైనా వుందా అని ప్రశ్నించగా, గుయెన్ దీటిన్ సూటిగా సమాధానం ఇవ్వలేదు. అయితే పారిస్ శాంతి చర్చలలో ఉత్తర వియత్నాం యుద్ధానికి పరిష్కారం కనుగొనడానికి నిశ్చయించినదని చెప్పారు.

"తమ భవితవ్యాన్ని తీర్చిదిద్దుకునే బాధ్యత ఉత్తర వియత్నామీయులదే. యుద్ధం సమస్య పారిస్‌లో అమెరికా, వియత్నాంల మధ్య చర్చల ద్వారా తేలవలసి వుంది" అని ఆయన అన్నారు.

"సోషలిస్టుదేశపు సోదరులుగా" రష్యా, చైనాలు ఉత్తర వియత్నాంకు సహాయం, మద్దతు అందిస్తూనే వున్నాయని మాత్రం ఆయన అన్నారు.

### నాలుగు అమెరికన్ విమానాల కూల్చివేత

హాంకాంగ్, జులై 9—నాలుగు అమెరికన్ యుద్ధ విమానాలను నిన్న హనోయ్‌లో సైనికులు కూల్చివేశారు.

దీనితో ఇంతవరకు ఉత్తరవియత్నాంపై దాడికివచ్చి కూల్చబడ్డ అమెరికన్ విమానాల సంఖ్య 3,741 కి పెరిగింది.

హనోయ్, ఇతర జనావాస ప్రాంతాలపై అమెరికన్ విమానదాడులను ఉత్తర వియత్నాం విదేశాంగ శాఖ ఖండించింది.

### సరకులు దించేస్తున్న చైనా నౌక

సైగాన్, జులై 9— ఉత్తర వియత్నాం కోస్తాకు మూడు కిలోమీటర్ల దూరంలో గురువారం నాడు రాత్రి ఒక చైనా నౌక సరకులు దించుతుండడం చూసినట్లు అమెరికన్ సైనికాధికారులు నిన్న ప్రకటించారు.

మే 10 న ఉత్తర వియత్నాం రేవులపై అమెరికా మందుపాతర్లు దించి దిగ్బంధన చర్యలు ప్రకటించిన తరువాత చైనా నౌక సరుకులు దించడం ఇది రెండవసారి అని వారు తెలిపారు.

చైనా నౌక నుంచి సరకులు ఎత్తుకున్న రెండు వియత్నాం పెద్ద పడవలు విన్‌లేవిక మండలం నుంచి 72 కిలోమీటర్ల దూరంలో వున్న డాంగ్‌హోయ్ రేవుకు ఆవతలగా చైనా నౌకకు, కోస్తాకు మధ్య గుండా ప్రయాణిస్తుండగా అమెరికన్ డిస్ట్రాయర్ ఒకటి కాల్పులు సాగించినట్లు అమెరికన్ అధికారి ఒకరు చెప్పారు.

వీటిలో ఒక పడవ మాత్రం మునిగిందని మరొకటి బీచ్‌కి చేరుకోగా, దానిని శుక్రవారంనాడు అమెరికన్ నౌకాదళం ఫైటర్ బాంబర్ ధ్వంసం చేసినట్లు ఆయన చెప్పారు.

### ఫ్రెంచి మేధావుల విజ్ఞప్తి

పారిస్, జులై 9— ఉత్తర వియత్నాం ఆనకట్టలపై అమెరికన్ బాంబింగ్‌కు స్వస్తి చెప్పాలని కోరుతూ అంతర్జాతీయ కళాకారులు, మేధావులతో సహా వందలాది మంది ప్రముఖులు ఒక ప్రకటన జారీచేశారు. ఈ పిటిషను నిన్న ప్రసిద్ధ ఫ్రెంచి పత్రిక "లెమొండే"లో అడ్వర్‌టైజ్‌మెంట్‌గా ప్రకటించారు.

ఆనకట్ట క్రింద రక్షిత ప్రాంతంగావున్న మండలంలో నివసిస్తున్న కోటి 50 లక్షల మంది ప్రజల ప్రాణాలకు బాంబింగ్‌వల ముప్పు ఏర్పడినదని వారు అందులో ఆందోళన వెలిబుచ్చారు.

"ఈ వేసవిలో ఆనకట్టలు కూలిపోతే దీనివల్ల కలిగే మూకుమ్మడి హత్యకు, అణుబాంబు ప్రయోగానికి ఆదేశమిచ్చినట్లుగానే ప్రెసిడెంట్ నిక్సన్ పూర్తిబాధ్యత వహించవలసి వుంటుందని వారన్నారు.

ఈ పిటిషన్‌పై సంతకాలు చేసినవారిలో ప్రముఖులు: జాపోల్ సార్త్రె, జేమ్స్ బాల్డ్విన్, సైమన్ డిబోవిర్, మారిస్ డూగా, ఫ్రెడరిక్ జోలియట్... (?) దెర్సిన పీరింగ్, నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త ఆల్ఫ్రెడ్ కాస్లర్.

## పాక్ - అమెరికా సంబంధాలు

### భుట్టో వివరణ

కరాచీ, జులై 9— అందరు గుర్తించిన అంతర్జాతీయ సూత్రాలు ఆధారంగానే పాకిస్తాన్ అమెరికాతో గట్టి పునాదులపై తన సంబంధాలు ఏర్పరచుకోనిర్దేశించినదని ప్రెసిడెంట్ భుట్టో చెప్పారు.

అమెరికా 196 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టోస్ట్ ఇస్తూ భుట్టో పై విధంగా అన్నారు. ఇస్లామాబాద్‌లోని అమెరికా దౌత్య కార్యాలయంలో ఈ విందు జరిగింది.

"కొన్ని అవకతవకలు మేము ఎదుర్కొనవలసిన సమయాలు వున్నాయి. కాని, ఇప్పుడు తిరిగి సంబంధాలు మెరుగుపడుతున్నాయి" అన్నారు భుట్టో.

## త్వరలో మలేసియా ప్రధాని మాస్కో సందర్శన

కౌలాలంపూర్, జులై 9— మలేసియా ప్రధాని టున్ అబ్దుల్ రజాక్ సెప్టెంబర్ ఆఖరులో మాస్కోను అధికార పూర్వకంగా సందర్శించనున్నారు. మలేసియా ప్రభుత్వాధినేత సోవియెట్ రాజధాని సందర్శించడం ఇదే ప్రథమం.

సోవియెట్ యూనియన్, మలేసియాల మధ్య ఆర్థిక సహకారాన్ని మరింత సన్నిహితం చేయడానికి ప్రధాని యాత్ర తోడ్పడగలదన్న విశ్వాసాన్ని ఇక్కడి అభిజ్ఞవర్గాలు వ్యక్తం చేశాయి.

## పశ్చిమ బెర్లిన్‌లో 2,000 మంది ప్రదర్శన

బెర్లిన్, జులై 9— పశ్చిమ బెర్లిన్‌లో నిన్న 2,000 మంది నిరసనప్రదర్శనకారులు అమెరికన్ సాంస్కృతిక కార్యాలయానికి ఊరేగింపుగా వెళ్ళి ఆగ్నేయ ఆసియాలో అమెరికా చర్యలను నిరసిస్తూ ప్రదర్శన జరిపారు.

ఉత్తర వియత్నాంపై వెంటనే బాంబింగ్ దిగ్బంధన చర్యలు నిలిపివేయాలని వారు కోరారు. అమెరికన్ సైన్యంలో, అమెరికాలో ప్రబలుతున్న యుద్ధవ్యతిరేకోద్యమంతో సంఘీభావం ప్రకటించారు.

### కిసింజర్ ఆశాభావం

శాన్ క్లెమెంటి కాలిఫోర్నియా జులై 9.- ఉత్తర వియత్నాం ఇప్పుడు వియత్నాం యుద్ధాన్ని ఆపడానికి చిత్తశుద్ధితో చర్చలు కొనసాగించడానికి సిద్ధంగా వున్నదని విశ్వసించడానికి తగిన కారణం అమెరికాకు వున్నదని ప్రెసిడెంట్ నిక్సన్ ప్రత్యేక సలహాదారు కిసింజర్ నిన్న అన్నారు.

"అయితే ఇందుకు గ్యారంటీ చెప్పలేం" అని కూడా ఆయనే అన్నారు.

పారిస్ చర్చలు నిలిచిపోయినప్పటి నుంచి దౌత్యరీత్యా తీవ్ర ప్రయత్నాలు లోపాయికారిగా సాగుతున్నవని ఆయన పేర్కొన్నారు.

## ఢిల్లీ ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ సావెనీర్

న్యూఢిల్లీ, జులై 9— ఢిల్లీ ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీ రజతోత్సవాల సావెనీర్ కమిటీ అధ్యక్షుడు శ్రీ టి. రామచంద్రరావు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు.

అక్టోబరు 20,21 22 తేదీలలో ఢిల్లీ ఆంధ్రా ఎడ్యుకేషన్ సొసైటీ రజతోత్సవాలు జరుపబడతాయి. ఈ ఉత్సవాలను రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి ప్రారంభోత్సవం చేయడానికి అంగీకరించారు. ఈ సందర్భంలో ఒక సూవనీరు ప్రచురించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో ప్రముఖుల వ్యాసాలతో పాటు, భారత దేశంలో ఆంధ్రేతర ప్రాంతాలలో నడుపబడుతున్న ఆంధ్ర విద్యాసంస్థలు సాంస్కృతిక సంస్థలను గురించి వ్రాసిన వ్యాసాలు కూడా ప్రచురించాలని నిర్ణయించడం జరిగింది. కాని మా దగ్గర ఈ విద్యా సంస్థల చిరునామాలు లేవు. అందుచేత ఈ పత్రికా ప్రకటన ద్వారా అట్టి సంస్థల అధినేతలను వారి చిరునామాలను మాకు తెలియపర్చవలసిందిగాను, అలాగే వారి సంస్థల చరిత్ర కార్యకలాపాలను గురించి క్లుప్తంగా ఇంగ్లీషులోగాని, తెలుగులోగాని వ్రాసి, తోడుగా మంచి ఫోటోలను కూడా పంపించవలసిందిగాను, (ఈ క్రింది చిరునామాకు) కోరుతున్నాను.

టి. రామచంద్రరావు ఛైర్మన్, సూవనీరు కమిటీ ఆంధ్ర ఎడ్యుకేషన్ సొసైటీ సెక్టర్ జూబ్లి పెవిలియన్ 1, దీన్‌దయాల్ ఉపాధ్యాయ మార్గ్ న్యూఢిల్లీ-1.

## భూసార పరిశోధన

### పటిష్ఠం చేయడానికి కేంద్రం సంకల్పం

బెంగుళూరు, జులై 9—నాల్గవ పంచవర్ష ప్రణాళికలోని వచ్చే రెండు సంవత్సరాలలో 40 లక్షల రూపాయల వ్యయంతో దేశంలోని 70 భూసార పరిశోధనాలయాలను పటిష్ఠం చేయాలని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ తలపెట్టింది.

ఈ విషయాన్ని నిన్న ఇక్కడ వ్యవసాయ మంత్రిత్వశాఖ ఎరువుల అభివృద్ధి విభాగం కమీషనర్ డాక్టర్ ఎస్. ఆర్. బరూవ పత్రికాగోష్ఠిలో వెల్లడించారు. రాష్ట్రాలలో భూసార పరిశోధన కార్యక్రమానికి తోడ్పడుతుంది. వివిధ రాష్ట్రాలకు 34 సంచార భూసార పరిశోధనాలయాలను సప్లయిచేయడానికి ఒక పథకం రూపొందించినట్లు ఆయన చెప్పారు. అటువంటి పరిశోధనాలయాలను ఇప్పటికే 18 సప్లయి చేశామని, మరి 16 త్వరలో సప్లయి చేస్తామని ఆయన తెలియజేశారు.

మైసూరుకు ఇప్పటికే రెండు సంచార పరిశోధనాలయాలను సప్లయి చేయడం జరిగిందని, మరి రెండింటిని సప్లయిచేస్తామని ఆయన చెప్పారు.

టోక్యో, జులై 9—పారిస్ శాంతిసంభాషణలలో ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం నాయకుడు జువాన్ థియూ నిన్న పీకింగ్ చేరినట్లు నవచైనా వార్తాసంస్థ మొన్న ప్రకటించింది.

# ప్రపంచ విశ్వవిద్యాలయ సంస్థాపనలో తోడ్పాటుకు ఇండియా సంసిద్ధత

న్యూఢిల్లీ, జులై 9—

అంతర్జాతీయ విశ్వవిద్యాలయాన్ని సంస్థాపించి, నిర్వహించడంలో ఐక్యరాజ్య సమితికి తగు విరాళమిచ్చి తోడ్పడడానికి ఇండియా ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించింది.

ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి నియమించిన నిపుణుల కమిటీ చేసిన సిఫారసుల ననుసరించి, ఇండియాలో ఈ విశ్వవిద్యాలయం భాగాన్ని నెలకొల్పే నిమిత్తం తగు సౌకర్యాలను సమకూర్చడానికి భారత ప్రభుత్వం సంసిద్ధత ప్రకటించింది.

జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో ప్రధాన కేంద్రాన్ని ఏర్పాటుచేసి, దేశంలోని వివిధ ప్రాంతాలలోగల ఉన్నత విద్యా కేంద్రాలతో సంబంధాలు కలిగివుండే విధంగా నూతన వ్యవస్థను సమకూర్చడానికి కూడా ఇండియా తన ఆమోదాన్ని వ్యక్తం చేసింది.

1970 లో జరిగిన సమావేశంలో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లి ఈ విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పే విషయమై ఒక తీర్మానాన్ని ఆమోదించింది. అంతర్జాతీయ విశ్వవిద్యాలయ సంస్థాపనావకాశాలను గురించి పరిశీలించవలసిందిగా ఈ తీర్మానంలో కార్యదర్శిని సమితి కోరింది.

పరిశోధన కృషిని, నమర్థులైన పరిశోధకులకు శిక్షణనిచ్చే కార్యక్రమాన్ని నిర్వహించడానికి అంతర్జాతీయ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించడం అవసరమని నిపుణుల కమిటీ సిఫారసు చేసింది.

అంతర్జాతీయ విశ్వవిద్యాలయాన్ని ఫెడరల్ పద్ధతిపై నెలకొల్పడం వాంఛనీయమని భారత ప్రభుత్వం సూచించింది. వివిధ వర్ధ దేశాలలో వేర్వేరు విశ్వవిద్యాలయ విభాగాలను ఏర్పాటుచేయడం ప్రయోజనదాయకమని ఇండియా ప్రభుత్వం వివరించింది.

తగిన సౌకర్యాలుగల జాతీయ విశ్వవిద్యాలయాలను పూర్తిగా వినియోగించుకోవాలని కూడా ఇండియా సూచించింది.

అంతర్జాతీయ విశ్వ విద్యాలయం కార్యనిర్ణయ, సమన్వయ కేంద్రానికి భూమి ఖర్చుకాకుండా దాదాపు 900,000 డాలర్ల వరకు వ్యయం కాగలదని నిపుణుల కమిటీ అంచనా వేసింది. ఈ కేంద్రానికి సాలీనా అయిదు లక్షల డాలర్లు ఖర్చుకాగలదని కూడా ఈ కమిటీ తెలియ జేసింది.

ఈ విశ్వవిద్యాలయ నిర్వహణకు కావలసిన పెట్టుబడిలో అధికభాగాన్ని స్వచ్ఛంద విరాళాల ద్వారా సమకూర్చుకోవలసి వుంటుందని, ఆతిథేయ ప్రభుత్వం అనుబంధ విభాగాలకు స్థలాన్ని, భవనాలను సమకూర్చడానికి కావలసిన ఖర్చును భరించవలసి వుంటుందని, ధనిక, నిర్ధనిక దేశాలమధ్య విధుల సేకరణ విషయంలో భిన్నమైన విధానాన్ని అవలంబించవలసి వుంటుందని కూడా కమిటీ సూచించింది.

## గూడూరువద్ద రైల్వే వ్యాగన్ల కొరత

### ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నట్టు అసెంబ్లీలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 9— నెల్లూరు జిల్లా గూడూరు రైల్వేస్టేషను నుంచి తమలపాకుల నిమ్మకాయల ఎగుమతికి తగినన్ని వ్యాగన్లను సమకూర్చాలని రాష్ట్ర ప్రభుత్వం రైల్వే వారిని కోరిందని, ఈ విషయంలో మరింత శ్రద్ధవహించి, ఇబ్బందిని తొలగించగలమని మార్కెటింగ్ మంత్రి శ్రీ డి. మునుస్వామి నిన్న శాసనసభలో హామీ ఇచ్చారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ ఎ. శ్రీనివాసులురెడ్డి ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ, గూడూరు నుంచి రోజూ పది మెట్రిక్ టన్నుల నిమ్మకాయల ఎగుమతి చేయడానికి తగిన సౌకర్యం కలదని, ఎక్కువ కాయలు వచ్చినప్పుడు మాత్రం కొంత ఇబ్బంది కలుగుతున్నదని, ఈ ఇబ్బందులు లేకుండా అదనపు వ్యాగన్లు సమకూర్చాలని రైల్వేవారిని కోరామని, మంత్రి తెలిపారు. 1972 ఏప్రిల్ నుంచి జూన్ వరకు వ్యాగన్ల కొరత ఏర్పడలేదని కూడా ఆయన అన్నారు.

అంతకుముందు తమ తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ, గూడూరులో వ్యాగన్ల కొరతవల్ల తమలపాకులు, నిమ్మకాయలు ఎగుమతి కాకుండానిలిచిపోయి, రైతులు ప్రతిరోజుకొన్ని లక్షల రూపాయల నష్టాన్ని భరిస్తున్నారని శ్రీ శ్రీనివాసులురెడ్డి అన్నారు.

వ్యాగన్ల కొరత విషయంపై తాము ఇటీవల హైదరాబాద్ వచ్చిన రైల్వే మంత్రి శ్రీ హనుమంతయ్యతో కూడా చర్చించామని, తగినచర్య తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారని శ్రీ మునుస్వామి చెప్పారు.

## అటెండర్‌గా ప్యూన్ హోదా మార్పు

### రాష్ట్రప్రభుత్వం నిర్ణయం

హైదరాబాద్, జులై 9 — "ప్యూన్" అన్న హోదాను ఇకముంది "అటెండర్" అని పిలవాలని, అటెండర్‌ను రికార్డు అసిస్టెంట్‌గా పిలవాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది.

ఆంధ్రప్రదేశ్ నాల్గవతరగతి ఉద్యోగుల కేంద్ర సంఘం విజ్ఞాపనను పురస్కరించుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం గైకొన్నది.

ఆంధ్రప్రదేశ్ లాస్ట్ గ్రేడ్ ఉద్యోగుల విజ్ఞాపనలలో తగు సవరణలను ప్రభుత్వం అధికారులకు అందజేయగలదని తెలుస్తున్నది.

## కేంద్రానికి కిసాన్ సంఘం హెచ్చరిక

### భూ సంస్కరణల విషయమై

న్యూఢిల్లీ, జులై 9— పరిశ్రమల రంగాన్ని విడిచిపెట్టి వ్యవసాయపు ఆదాయాలపై ఎట్టి గరిష్ఠ పరిమితులను విధించినా రైతులు శక్తికొలది ఎదుర్కొనగలరని భారతీయ కిసాన్ సంఘ్ నేడు హెచ్చరించింది.

ఆదాయాలపై పరిమితి తమకు అభిమతమేనని, అయితే దానిని ఒక్క వ్యవసాయ రంగానికే పరిమితంచేసి ఇతర పరిశ్రమలకు రాయితీలు కల్పించడం హేతుబద్ధమైన చర్య అని, రైతులకు దారుణమైన అన్యాయమని సంఘ్ ఒక ప్రకటనలో తెలిపింది.

పీకింగ్, జులై 9— యూరప్ ఆసియా సమస్యలపై ఫ్రెంచి విదేశాంగ మంత్రి ష్యూమన్ నిన్న ఇక్కడ చైనా విదేశాంగ మంత్రి చీపెంగ్‌ఫీతో చర్చలు జరిపారు. పశ్చిమాసియా, మధ్యధరా ప్రాంతాల గురించి ప్రస్తావించారు.


## వర్గీకృత ప్రకటన

"అధునాతన కుటీర పరిశ్రమలు" తెలుగు పుస్తకము అనేక లాభదాయకమైన 'కుటీర పరిశ్రమల' వివరములు వ్రాసినారు. దీనివలన చాలా మంది ప్రతినెలా వేలకు వేలు సంపాదించుచున్నారు. దీనియందు 224 పుటలు గలవు వెల: రు. 10. చేకు ... 464 పుటలు. వెల రు. 16 తపాలా ఖర్చు 3.00.
Cottage Industry (JA-2) P. B No. 1262 Anguri Bagh Market. Delhi-6.


## చెంచల్‌గూడా సెంట్రల్ జైలులో ఖైదీ మృతి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 9— హైదరాబాద్ చెంచల్‌గూడా సెంట్రల్ జైలులో దౌర్జన్యాలకు దిగిన నేరస్థులను జిల్లా కలెక్టర్ శ్రీ టి. లక్ష్మీకాంతరెడ్డి ఊరటపరచి దుష్పరిణామాలు ఏర్పడకుండా చేశారు.

నేటి తెల్లవారుజామున ఆకస్మికంగా చనిపోయిన ఒక వ్యక్తి మృతదేహాన్ని తీసుకొనివెళ్ళనీయకుండా అధికారులను ఖైదీలు ఆటంకపరచారని, ఆహారం తీసుకోవడానికి నిరాకరించారన్న వర్తమానం అందగానే జిల్లా కలెక్టర్ హుటాహుటిగా జైలుకువెళ్ళి పరిస్థితిని తెలుసుకొన్నారు.

ఇంతవరకు ఆరోగ్యంగా, ఉల్లాసంగా వుంటున్న యువకుడైన ఒక ఖైదీకి నేటి తెల్లవారుఝామున ఛాతీలో నొప్పివచ్చిందని, జైలు డాక్టరు వచ్చి పరీక్షించే వేళకు ఆ ఖైదీ మరణించినట్టు తెలుస్తున్నది.

జైలు డాక్టర్లు తమకు సరియైన వైద్య సదుపాయం కలుగజేయడంలేదని, తమను జైలు అధికారులు హింసపెడుతున్నారని ఖైదీలు జిల్లా కలెక్టరుకు తెలియజేశారు. తమకు సరియైన భోజనం కూడా పెట్టడంలేదని వారు ఆరోపించారు.

జైలరును, డాక్టర్లను వెంటనే బదిలీ చేయాలని ఖైదీలు కోరారు.

జిల్లా కలెక్టర్ జైలు ఖానాలను, వంటగదిని తనిఖీ చేశారు.

జైలు సూపరింటెండెంట్ డాక్టర్లు, వెల్‌ఫేర్ ఆఫీసర్‌తో సమగ్రమైన చర్చలు జరిపిన అనంతరం జైలులో వాడుతున్న పాత్రలను తక్షణమే మార్చివేసి మంచి ఆహారాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

చేసిన ఫిర్యాదులను పరిశీలించి సముచిత చర్యలు వెంటనే గైకొనగలమని కలెక్టర్ హామీ ఇచ్చారు.

మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి శవ పరీక్ష నిమిత్తం తీసుకొని వెళ్ళారు.

## మెక్ గవర్న్‌కు హంఫ్రీ సవాలు

మియామిబీచ్, జులై 9— వచ్చే సోమవారం రాత్రిలోగా అమెరికా డెమోక్రాటిక్ పార్టీ పట్ల విశ్వాసాన్ని ప్రకటిస్తూ ప్రమాణ స్వీకారం చేయవలసిందిగా ప్రెసిడెంట్ పదవికి పార్టీ అభ్యర్థిత్వాన్ని కోరుతున్న సెనేటర్ జార్జి మెక్‌గవర్న్‌ను, ఇతరులను నిన్న సెనేటర్ హ్యూబర్ట్ హంఫ్రీ సవాలుచేశారు.

పార్టీ కార్యక్రమాలను, విధానాలను సమర్థించనంతకాలం తాను ఏ అభ్యర్థినైనా బలపరచజాలనని శ్రీ హంఫ్రీ ఉద్ఘాటించారు.

పార్టీ అభ్యర్థిత్వాన్ని కోరుతున్న వారంతా ఇందుకు సమ్మతించాలని ఆయన సూచించారు.

శ్రీ హంఫ్రీ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తాను సూచించిన విధంగా ప్రతిజ్ఞా స్వీకారం చేయకపోతే పార్టీ సదస్సుకు హాజరుకానున్న ప్రతినిధులకు ఏ అభ్యర్థి అయినా న్యాయం చేకూర్చజాలడని స్పష్టం చేశారు.

# సిరియాకు కొత్తగా రష్యా ఆయుధ సహాయం

### క్రెమ్లిన్ నాయకులతో ప్రెసిడెంట్ అసాద్ చర్చల అనంతరం ప్రకటనలో వెల్లడి

మాస్కో, జులై 9—

సిరియాకు కొత్తగా ఆయుధాలు అందజేయగలమని రష్యా నిన్న హామీ ఇచ్చినదని అధికార ప్రకటన వెలువడింది.

క్రెమ్లిన్ నాయకులతో ఇక్కడ సిరియన్ ప్రెసిడెంట్ హఫీజ్ అల్ అసాద్ జరిపిన చర్చలు ముగిసిన సందర్భంగా వెలువడిన సోవియట్—సిరియా సంయుక్త ప్రకటనలో ఈ విషయం వుంది.

సిరియా సైనిక సంపత్తిని పరిపుష్టం చేసి, ద్వైపాక్షిక ప్రాతిపదికపై సైనిక సహకారం అందించుకోవడానికి తీసుకోవలసిన చర్యల గురించి ఒప్పందం కుదిరినదని ఆ ప్రకటనలో వుంది.

పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, అమెరికా విధానాలను ఉభయపక్షాలు ఖండించాయి.

### లెబనాన్-సిరియాల నిర్ణయం

బీరూట్, జులై 9— అరుగురు అరబ్ సైనికాధికారులను విడుదలచేయడానికి ఇజ్రాయెల్ నిరాకరించిన విషయమై చర్చించేందుకు సమితి భద్రతాసంఘం సమావేశం వారంరోజులు వాయిదాపడడానికి అభ్యంతరం తెలపరాదని లెబనాన్, సిరియాలు నిర్ణయించుకున్నాయి.

జూన్ 26 నాటి భద్రతాసంఘం తీర్మానం ప్రకారం ఆఫీసర్ల విడుదలకై ఈలోగా సంఘం సభ్యులు, సమితి ప్రధాన కార్యదర్శి వాల్డ్‌హీమ్ ఒత్తిడి తేవచ్చునని లెబనాన్ విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి.

### పాలస్తీనా విమోచన సంఘటన ప్రకటన

బీరూట్, జులై 9— తమ నాయకులలో ఒకరిని ఇజ్రాయెల్ హత్య చేసినదని పాలస్తీనా ప్రజావిమోచన సంఘము నిన్న ఆరోపించింది.

"శత్రువుపై తిరుగులేని దెబ్బ తీయడం ద్వారా ఇందుకు ప్రతీకారం తీర్చుకుని తీరుతాం" అని ప్రకటించింది.

## బంగ్లాదేశ్‌కు ఇరాక్ గుర్తింపు

బాగ్దాద్, జులై 8— ఇరాక్ ప్రభుత్వం బంగ్లాదేశ్‌ను గుర్తించడానికి నిశ్చయించినట్లు ఇరాక్ అధికార వార్తా సంస్థ నేడు ప్రకటించింది.

## సిమ్లా ఒప్పందం: 13 న పి. సి. సి. ఆధ్వర్యాన సభ ఏర్పాటు

హైదరాబాద్, జులై 9— సిమ్లాలో భారత, పాకిస్తాన్‌ల మధ్య జరిగిన శిఖరాగ్ర సమావేశంలో కుదిరిన ఒప్పందాన్ని బలపరిచే నిమిత్తం ఈ నెల 13వ తేదీ సాయంత్రం ఆరు గంటలకు గాంధీ భవన్ ప్రకాశం హాలులో ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఒక సమావేశం ఏర్పాటు చేస్తున్నది.

పి. సి. సి. అడ్‌హాక్ కమిటీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, అసెంబ్లీ స్పీకర్ శ్రీ పిడతల రంగారెడ్డి ప్రభృతులు ప్రసంగిస్తారు.

బెల్‌గ్రేడ్ విమానాశ్రయంలో రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి స్వాగతమిస్తున్న ప్రెసిడెంట్ టిటో

# 1976లోగా పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం పూర్తి

### ఇరిగేషన్ పద్దులపై చర్చకు సమాధానమిస్తూ అసెంబ్లీలో మంత్రి శ్రీ నరసారెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 9—

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని 1976 లోగా పూర్తి చేయాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో వున్నట్టు ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి నిన్న అసెంబ్లీలో చెప్పారు.

(ఇరిగేషన్ పద్దులపై చర్చకు మంత్రి సమాధానాన్ని అందినంత వరకు "ఆంధ్రజ్యోతి" నిన్ననే ప్రచురించింది. మిగతా వివరాలను ఈ దిగువ ఇస్తున్నాము — ఎడిటర్)

పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణాన్ని వచ్చే సంవత్సరం పూర్తి చేయాలన్న సభ్యుల సూచనను ప్రస్తావించి, 1976 లోగా ప్రాజెక్టును పూర్తి చేయాలని ప్రభుత్వం దృఢనిశ్చయంతో, అందుకే ప్రపంచ బ్యాంకు నుంచి సహాయాన్ని కోరి, పొందడం జరిగిందని, ఇంకా ప్రాంతీయ సంఘం [illegible], కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సహాయంతోను ప్రాజెక్టును మరింత వేగంగా నిర్మించడానికి ప్రభుత్వం సకల చర్యలు తీసుకుని శ్రద్ధతో కృషిచేస్తున్నదని, చురుకుగా పనులు నిర్వహించి మొత్తం ఆయకట్టుకు నీటి సరఫరా అందజేసి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు.

చతుర్థ ప్రణాళికలో పోచంపాడు ప్రాజెక్టుకు 45 కోట్లు, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు 44 కోట్లు కేటాయించబడిందని, ఈ ఏడాది ఈ రెండు ప్రాజెక్టులకు మొత్తం 17 కోట్లు కేటాయించబడిందని, అందువల్ల ఈ ప్రాజెక్టుల నిర్మాణంలో ఇక జాప్యానికి ఎట్టి అవకాశం లేదని మంత్రి చెప్పారు.

జాప్యం కారణంగా నాగార్జునసాగర్ నిర్మాణం ఖర్చు పెరిగిపోతుందన్న విమర్శను ప్రస్తావించి, అందుకు కారణాలను వివరించి ఇంతఖర్చు అయినప్పటికీ ఫలితం లభించలేదని, కుడి ఎడమ కాల్వల కింద పదిలక్షల ఎకరాలకు నీటి పారుదల సౌకర్యం లభించిందని, మరి 60 లక్ష 10 కోట్ల రూపాయలు అదనంగా ఖర్చుపెడితే మరి పది వేల ఎకరాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు.

ప్రాజెక్టు నిర్మాణంలో ఎక్కడా లోపం లేదని, బాగా జరిగిందని కేంద్ర పబ్లిక్ వర్క్సు శాఖ నిపుణులు అందరూ అభిప్రాయం వెలిబుచ్చారని ఆయన అన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వం స్వీకరించేట్టు రాష్ట్ర ప్రభుత్వం చేయలేకపోయిందన్న శ్రీమతి ఈశ్వరీబాయ్ విమర్శకు సమాధానమిస్తూ, ఈ ప్రాజెక్టు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం అనేకసార్లు కేంద్రాన్ని కోరిందని, ఏదైనా ఒక ప్రాజెక్టునైనా తీసుకోమని కూడా కోరిందని, అయితే ఇరిగేషన్ రాష్ట్ర సబ్జెక్టు కనుక తీసుకోలేమని కేంద్రం తెలిపిందని, అయితే అదనపు నిధులైనా ఇవ్వమంటే అనేకసార్లు ఇచ్చారని శ్రీ నరసారెడ్డి వివరించారు.

రాయలసీమకు వరప్రసాదంగా పరిగణింపబడిన తుంగభద్ర ఎగువ కాల్వ ప్రాజెక్టు నిర్మాణంలో అసాధారణంగా జాప్యం జరిగిందని, 25 ఏళ్ళుగా ఈ పని మందకొడిగా సాగుతున్నదని, ఇరిగేషన్ బడ్జెట్‌లో రాయలసీమకు అన్యాయం జరుగుతున్నదని వచ్చిన విమర్శకు సమాధానం ఇస్తూ, రాయలసీమ భూగర్భజలం పుష్కలంగా వున్నప్పటికీ నదీ లోయ ప్రాజెక్టులకు అవకాశంలేని, ప్రజలు కష్టజీవులని, నీరు కావాలని అడుగుతున్నారని, కృష్ణానది జలాలను రాయలసీమకు మళ్ళించాలని అడుగుతున్నారని, సిద్దేశ్వరం ఆనకట్ట కట్టమని మద్రాసు రాష్ట్రం రోజులలో ఆందోళన జరిగిందని వాదోపవాదాలు జరుగుతాయని, కృష్ణానదిపై కార్యుం సాగర్ నిర్మాణం జరిగినా ఇంకా ఈ ప్రాజెక్టుద్వారా కృష్ణాజలాలను రాయలసీమకు మళ్ళించడానికి అవకాశం వుందో, లేదో చూడాలని, అసలు నదీజలాల వివాదాన్ని ట్రిబ్యునల్ తేల్చిందే, ఈ విషయాన్ని పరిశీలించలేమని, కృష్ణా, శ్రీశైలం, తుంగభద్రల నుంచి ఇంకా అదనంగా నీరు వస్తుందేమో తెలిస్తే అప్పుడు ఆలోచించవచ్చునని మంత్రి చెప్పారు.

తుంగభద్ర ఎగువకాల్వ రెండవ దశ నిర్మాణం జరుగుకున్నదని, ఈసారి కూడా మంత్రి కొంత అదనపు భూమికి నీరు ఇచ్చామని ఆయన చెప్పారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టి ఉభయగోదావరి, విశాఖ జిల్లాలకు అదనపు నీటి పారుదల సౌకర్యం కల్పించాలని ఈ చర్చలో ఆ జిల్లాల సభ్యులు ఎక్కువ ఉత్సాహంతో వెలిబుచ్చిన కోరికను ప్రస్తావిస్తూ, గోదావరి నదీజలాల పంపిణీపై ట్రిబ్యునల్ తీర్పు వచ్చేనే ఈ విషయంలో నిర్ణయం తీసుకోవడం సాధ్యం అవుతుందని మంత్రి చెప్పారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించలేకపోతే మరొక కార్పొరేషను ఏర్పాటుచేసి రైతుల వాటాలు తీసుకోవడానికి సిద్ధంగా వున్నారని ఆ సొమ్ముతో ప్రాజెక్టు నిర్మించవచ్చునని సభ్యులు సూచించారు. ఈ సూచనను మంత్రి ప్రశంసిస్తూ, రైతుల చొరవను ప్రభుత్వం తప్పకుండా ప్రోత్సహించగలదని, అంతేకాకుండా ప్రభుత్వంకూడా తనవంతు శ్రద్ధతీసుకుని కొంత సహాయపడగలదని మంత్రి హామీ ఇచ్చారు.

వంశధార ప్రాజెక్టు నిర్మాణానికి కేంద్రం మొన్ననే అనుమతి ఇచ్చిందని, తాము ఢిల్లీ వెళ్ళి వెంటనే అనుమతి ఇవ్వాలని కేంద్రంపై వత్తిడి తెచ్చామని, దానికి అనుమతి వచ్చిందని, శ్రీకాకుళం, విశాఖ జిల్లాలపై ప్రభుత్వానికి శ్రద్ధలేదని, ఇది వరకే వంశధార ప్రాజెక్టుపై 140 లక్షలు ఖర్చుపెట్టడం జరిగిందని ఆ ప్రాంతాన్ని అభివృద్ధిపరచాలని ప్రభుత్వ ధ్యేయమని శ్రీ నరసారెడ్డి చెప్పారు.

నిజాంసాగర్ ప్రాజెక్టులో 600 అడుగుల వరకు పూడిక చేరుకుపోయిందని, దాన్ని తొలగించే వీలులేదని, అందువల్ల గట్టును ఎత్తు 4 అడుగులు పెంచి, కాలువలను మెరుగుపరచడంద్వారా ఈ సమస్యను పరిష్కరించాలన్న నిర్ణయానికి రావడం జరిగిందని ఆయన చెప్పారు. అభివృద్ధి పన్ను ముందుగా చెల్లించడానికి అక్కడి ఆంధ్ర రైతులు మాత్రమే ముందుకు వస్తున్నారు. తెలంగాణా రైతు చెల్లించేసికోలా చెరన్న వాదనను ఖండిస్తూ, అక్కడ వాటికి నీరు మంచి [illegible] పన్ను చెల్లించడానికి ముందుకు వస్తున్నారని, చెల్లిస్తున్నారుకూడా అని మంత్రి చెప్పారు.

ఈ పన్ను వసూలయిన తర్వాత, ప్రాంతీయ సంఘం నిధులను కూడా పొంది, ప్రణాళికేతర నిధుల పరిగణించి, నిజాంసాగర్ ప్రాజెక్టు రీమోడలింగ్ కార్యక్రమాన్ని అమలుపరచగలమని ఆయన హామీ ఇచ్చారు.

మంత్రి సమాధానంలో అసంతృప్తి చెందిన పలువురు సభ్యులు అనేక వివరాలు కోరారు.

శ్రీ వసంత నాగేశ్వరరావు (కాం) ప్రశ్నకు సమాధానమిస్తూ, కృష్ణాజిల్లాలోని నందిగామ, తదితర వెనుకబడిన ప్రాంతాలకు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీరు అందజేయడానికి అయిదుకోట్ల 60 లక్షల రూపాయల విలువ పథకం ఒకదానిని కేంద్ర ప్రభుత్వానికి సమర్పించామని, దీని అమలుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

సింగూరు ప్రాజెక్టు నిర్మాణానికి పర్యవేక్షణ జరుగుతున్నదని డాక్టర్ చక్రధరరావు (ఇం) మంత్రి తెలియజేశారు.

నిరుద్యోగులైన ఇంజనీర్లకు కాంట్రాక్టు పనులు ఇచ్చి బుణాలు కూడా ఇవ్వాలన్న సూచనను ప్రస్తావిస్తూ కొందరికి ఇప్పటివరకు ఇతర కాంట్రాక్టర్లకు పనులు ఇచ్చేసి, వెళ్ళిపోయారని, అయినప్పటికి ఇంజనీర్లకు కాంట్రాక్టులు ఇవ్వడానికి ప్రభుత్వంసిద్ధంగా వుందని, ప్రాజెక్టులో పనిచేసి, రిట్రెంచ్ అయిన సాంకేతిక సిబ్బంది సహకారసంఘం పెట్టుకుంటే వారికే కంట్రాక్టులు ఇస్తామనికూడా ఇదివరకే హామీ ఇచ్చామని శ్రీ నరసారెడ్డి తెలిపారు.

# డి. ఎం. కె. ప్రభుత్వం తొలగింపుకు కృషి

### కొందరు కాంగ్రెసు వాదులు చేస్తున్నట్టు కరుణానిధి ఆరోపణ

మద్రాసు, జులై 8—

కేంద్ర కాంగ్రెస్‌లోని ద్వితీయ శ్రేణి నాయకత్వం డి.ఎం.కె. పార్టీ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ప్రయత్నిస్తున్నట్టు తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి ఆరోపించారు.

డి.ఎం.కె. ప్రభుత్వానికి ఇబ్బంది కలిగించడానికి ప్రయత్నిస్తున్న తమిళనాడులోని కాంగ్రెస్ వాదులను కాంగ్రెస్ పార్టీలోని కేంద్ర నాయకులు బలపరుస్తున్నట్టు ఆయన విమర్శించారు.

కేంద్ర ప్రభుత్వం తమిళనాడులోని డి. ఎం. కె. ప్రభుత్వాన్ని పదవీచ్యుతి చేయాలన్న ఉద్దేశంతోనే కాంగ్రెసు వాదులు ఈ ఆందోళనను బలపరుస్తున్నారన్న అనుమానం మీకు వున్నదా అని విలేకరులు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిని ప్రశ్నించారు.

డి. ఎం. కె. ప్రభుత్వాన్ని అధికారం నుంచి తొలగించాలన్న ఉద్దేశం కేంద్ర ప్రభుత్వానికి వున్నట్టు చెప్పలేనని అయితే కేంద్ర కాంగ్రెస్ పార్టీలో ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకులు అనుసరిస్తున్న పద్ధతులు దృష్ట్యా వారు ఈ ప్రభుత్వాన్ని అధికారం నుంచి తొలగించే వుద్దేశంతో వారు వున్నట్టు అనుమానించవలసి వస్తున్నదని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి చెప్పారు.

తమిళనాడు రాష్ట్ర పరిస్థితి గురించి నిన్న ఫోనులో ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో మాటాడిన సమయంలో ఈ విషయాలను ఆమె దృష్టికి తెచ్చారా అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి జవాబు చెబుతూ రాష్ట్రంలోని పరిస్థితుల గురించి పూర్తిగా వివరించామని రాష్ట్రంలోని పరిస్థితులు అదుపులోకి వచ్చాయని ఆమెకు చెప్పామన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలను పరిరక్షించడానికి కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ప్రధానికి హామీ ఇవ్వడం జరిగిందని ఆయన చెప్పారు.

ఈ నెల 5 వ తేదీన జరిగిన పోలీసు కాల్పులలో 48 మంది మృతిచెందినట్టు ఇక్కడ ఆమె పార్టీ కార్యకర్తలు చేసిన ఆరోపణను ఆమె విశ్వసిస్తున్నట్టు లోచనం లేదని ఆయన విలేకరులకు చెప్పారు.

ఈ కాల్పుల సంఘటన గురించి తనను ప్రధాని ప్రశ్నించకపోవడమే దానికి కారణమని అన్నారు.

రైతులకు వ్యతిరేకంగా తన పార్టీ సభ్యులు ఇచ్చిన దురుద్దేశపూరితమైన ఉపన్యాసాలవల్ల రాష్ట్రంలో హింసాయుత చర్యలు జరిగాయన్న ఆరోపణను శ్రీ కరుణానిధి ఖండించారు.

ఈ సందర్భంలో ఆయన ఒక బహిరంగ సభలో ఒక కమ్యూనిస్టు నాయకుడు చేసిన ప్రసంగాన్ని గురించి ప్రస్తావించారు.

రైతుల ప్రతినిధులతో సంప్రతింపులు జరపడానికి తాను సిద్ధంగా వున్నట్టు ముఖ్యమంత్రి చెప్పారు.

## రైతుల కార్యాచరణ సమితి హెచ్చరిక

వారంరోజులలోగా తమ కోర్కెలను మన్నించకపోతే రాష్ట్రంలో సహాయ నిరాకరణ ఉద్యమాన్ని ప్రారంభించడం జరుగుతుందని కార్యాచరణ సమితి నేడు తమిళనాడు ప్రభుత్వానికి అల్టిమేటమ్ ఇచ్చింది.

ప్రభుత్వంతో సంప్రతింపులు జరపడానికి రైతుల కార్యాచరణ సమితి సుముఖత వ్యక్తంచేసింది. తనతో నేరుగా సంప్రదింపులు జరపాలన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది.

## "పిల్లలకు సరియైన విద్య గరపాలి"

### సత్యసాయి స్త్రీల కళాశాల వార్షిక సభలో గవర్నర్ విజ్ఞప్తి

అనంతపురం, జులై 9— పిల్లలకు నైతిక, మానసిక, శారీరక శక్తిసామర్థ్యాలను పటిష్ఠంచేసే సరియైన విద్యను గరపాలని ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ దేశంలోని విద్యావేత్తలకు నిన్న పిలుపు చేశారు.

ఇక్కడి శ్రీ సత్యసాయి స్త్రీల కళాశాల ప్రథమ వార్షికోత్సవానికి అధ్యక్షతవహిస్తూ గవర్నరు ఈ విషయం చెప్పారు.

మన దేశ చరిత్రలో స్త్రీలకు గొప్ప ప్రాముఖ్యత ఇచ్చారని, ఇప్పుడు కూడా, సమర్థవంతురాలైన శ్రీమతి ఇందిరా గాంధీ నాయకత్వం దేశానికి లభించింది అని ఆయన గుర్తుచేశారు. భవిష్యత్తులో [illegible] కాబోతున్న వారికి సక్రమమైన శిక్షణ ఇవ్వకపోతే దేశపు ఉన్నతి లభించదని ఆయన అన్నారు.

శ్రీ సత్యసాయిబాబా కృషిని శ్రీ దేశాయ్ ప్రశంసించారు.

అంతకుముందు గవర్నరు [illegible] పంచిపెట్టారు.

[illegible] ప్రముఖ వక్త డాక్టర్ ఎస్. భగవంతం మాటాడుతూ, ఆ కళాశాల గొప్ప సంస్థగా అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

## రాష్ట్రంలో పసుపు పంట సాగుబడి తగ్గుదల

హైదరాబాద్, జులై 9— ప్రస్తుత సంవత్సరంలో పసుపు పంట 21600 హెక్టార్ల భూమిలో సాగుచేసినట్టు అంచనా వేస్తున్నారు. గత సంవత్సరం ఈ పంట 25700 ఎకరాలలో వేశారు. అంటే ఈ పంట సాగు బడి 16 శాతం తగ్గినట్టు తుది అంచనాల వల్ల తెలుస్తున్నది.

(1 వ పేజీ తరువాయి)

ఆఫీసులోనే మార్పు - తీసుకొని వస్తున్నట్టు ఆయన ప్రకటించారు.

టాగూర్ హోం డైరెక్టర్ శ్రీ ఎమ్. ఎస్. కోటీశ్వరన్ మాటాడుతూ ఒక వెనుక పద్ధతిని రద్దు చేసిన ఫలితంగా సున్నా మార్కులు వచ్చి కాపులు ఎగ్గొడుతున్న విద్యార్థులు కూడా చక్కగా పాఠశాలకు హాజరవుతున్నారు [illegible] విద్యార్థి నాయికలు వస్తున్నారని అన్నారు.

విద్యావిషయకంగా విద్యార్థులు వెనుకబడిన కారణాన్ని గుర్తించడానికి పరిశోధన చర్యలు గైకొనాలని ఆయన సూచించారు.

విద్యార్థులు విద్యావిషయకంగా వెనుకబడడానికి కారణం పాతకాలపు, కాలదోషం పట్టిన సిబ్బంది విధానాన్ని అనుసరించడమే నని హెడ్‌మాస్టర్లు ఏకగ్రీవంగా అభిప్రాయపడ్డారు.

కాలదోషం పట్టిన ఈ పద్ధతి ప్రకారం ఒకే ఉపాధ్యాయుడు జనరల్ లెక్కలు, కాంపోజిట్ లెక్కలు, ఫిజికల్ సైన్సు, బయోలాజికల్ సైన్సు బోధించవలసివస్తున్నది.

ప్రతి పాఠ్యాంశానికి వేర్వేరు ఉపాధ్యాయులను నియమించాలని హెడ్‌మాస్టర్లు సిఫారసు చేశారు.

## "సిమ్లా సంధి ప్రోత్సాహకం"

### ఇండోనేసియా వ్యాఖ్య

సింగపూర్, జులై 9— ఇటీవల ఇండియా, పాకిస్తానుల మధ్య, రెండు కొరియాలమధ్య కుదిరిన ఒప్పందాలు "ప్రోత్సాహకరమైనవి" అని ఇండొనేసియా విదేశాంగ మంత్రి మాలిక్ అన్నారు.

నూతన పరిస్థితులకు అనుగుణంగా ఈ నాలుగు దేశాలు వ్యవహరించినందుకు ఆయన అభినందించారు.

## అఖిల భారత కాంగ్రెసు మహాసభలు

### డిసెంబరు 27 నుంచి కలకత్తాలో జరుగగలవట

కలకత్తా, జులై 9— అఖిల భారత కాంగ్రెసు మహాసభలు డిసెంబరు 27, 28, 29 తేదీలలో ఇక్కడ జరుగుతాయని ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రతినిధి ఒకరు ఇక్కడ చెప్పారు.

పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ కార్యవర్గం నిన్న ఇక్కడ సమావేశమై సిమ్లా ఒప్పందంవల్ల హర్షం వెలిబుచ్చారు. ఇది ఉపఖండంలో శాంతి సాధనకు చరిత్రాత్మకమైన చర్య అని ఆ కార్యవర్గం వర్ణించింది.

## మద్రాసులో ఊరేగింపు

(1 వ పేజీ తరువాయి)

[illegible] ఉత్తరీయం ధరించి పాల్గొన్న కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ్, మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం, తమిళనాడు కాంగ్రెసు కమిటీ కన్వీనర్ శ్రీ ఎ. పి. సి. వీరబాహు, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎం. కళ్యాణసుందరం, స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ హెచ్. వి. హాండే ఈ ఊరేగింపుకు నాయకత్వం వహించారు.

## తమిళనాడులో పలుచోట్ల మౌన ప్రదర్శనలు

మద్రాసు, జులై 9—వ్యవసాయదారుల ఆందోళనకు మద్దతుగా జులై ఆయిదవ తేదీన రాష్ట్ర వ్యాపితంగా జరిగిన బంద్ సందర్భంగా పోలీసు కాల్పులలో మరణించిన 15 మంది వ్యక్తుల పట్ల సంతాపసూచకంగా సంతాపదినం పాటించే నిమిత్తం నేడు రాష్ట్రంలో పెక్కుచోట్ల మౌన ప్రదర్శనలు జరిగాయి.

తంజావూరు, కోయంబత్తూర్, తిరుచినాపల్లి, సేలం, రామనాథపురం, మధురై పట్టణాలలో వందలకొలది వ్యవసాయదారులు నల్లబ్యాడ్జీలు ధరించి ఊరేగింపులో పాల్గొన్నారు.

ప్రదర్శనలు శాంతియుతంగా జరిగాయని, ఎట్టి అల్లర్లు జరగలేదని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

## శాసన మండలికి ఎన్నికలు

### జంటనగరాల పట్టభద్రుల నియోజక వర్గంలో 50 శాతం ఓట్ల పోలింగ్

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జులై 9— జంటనగరాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి శాసన మండలిలో రెండు స్థానాలకు నేడు జరిగిన ఎన్నికలలో పోలింగ్ ముగిసేసరికి సుమారు 50 శాతం ఓట్లు పోలు అయినట్లు అంచనా వేశారు.

తెలంగాణా ప్రాంతంలో మూడు పట్టభద్రుల నియోజకవర్గాలకు, రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాలకు నేడు పోలింగ్ జరిగింది.

హైదరాబాద్ పశ్చిమ ఉపాధ్యాయ నియోజకవర్గం— హైదరాబాద్, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాలలో 60 నుంచి 70 శాతం వరకు ఓట్లు పోలు అయినట్లు ఇక్కడికు అందిన వర్తమానంవల్ల తెలుస్తున్నది.

జంటనగరాల పట్టభద్రుల నియోజకవర్గంలోని రెండు స్థానాలకు 17 మంది పోటీ చేస్తున్నారు. సుమారు 20 వేల మంది ఓటర్లు వున్నారు. హైదరాబాద్ పశ్చిమ ఉపాధ్యాయ నియోజకవర్గం నుంచి నల్గురు పోటీ చేస్తున్నారు. ఈ నియోజక వర్గంలో 4800లో మంది ఓటర్లు వున్నారు.

ఈ రెండు నియోజకవర్గాలలో మొత్తం 106 పోలింగు కేంద్రాలు ఏర్పాటు చేశారు. వీటిలో మహబూబ్‌నగర్‌లో 14, మెదక్‌లో 12 కేంద్రాలు వున్నాయి.

హైదరాబాద్‌నగరం పట్టభద్రుల నియోజక వర్గంలో 46 పోలింగు కేంద్రాలువున్నాయి.

ఉపాధ్యాయుల నియోజకవర్గం ఓట్ల లెక్కింపు రేపు, పట్టభద్రుల నియోజకవర్గం ఓట్ల లెక్కింపు 11వ తేదీన ప్రారంభమౌతుంది.

## విశాఖపట్టణానికి గోదావరి నీటి సరఫరా

### పైపులద్వారా సాధ్యమని అసెంబ్లీలో మంత్రి వెల్లడి

హైదరాబాదు, జులై 8— గోదావరి జలాలను విశాఖపట్నానికి కాలువల ద్వారా తీసుకుపోవడం సాధ్యంకాదని, కాలువల ద్వారా నీరు ఆ ఎగువ ప్రాంతానికి పోదని అందువల్ల పైపులైన్లద్వారానే తీసుకుపోవలసివుంటుందని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి నేడు శాసన సభలో తెలిపారు.

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ఇతర పరిశ్రమల నీటి అవసరాలు తీర్చడానికి ఈ పథకం తలపెట్టబడినదని ఇందుకు అయ్యే 11 కోట్ల రూపాయల వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని ఆయన చెప్పారు.

ఇరిగేషను శాఖ పద్దులపై జరిగిన చర్చకు సమాధానం చెబుతూ మంత్రి ఈ విషయాలు తెలియజేశారు.

కాల్వలద్వారా నీరు తీసుకుపోయినచో దారిపొడుగునా ఉభయ గోదావరుల విశాఖపట్నం జిల్లాలో వ్యవసాయానికి నీరు సరఫరా చేయడానికి వీలుకలుగుతుందని చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు సూచించారు.

కాల్వల ద్వారా నీరు సరఫరా చేయడం సాధ్యంకాదని నిపుణులు నిర్ణయించినట్లు రాష్ట్ర మంత్రి శ్రీ పి. నరసారెడ్డి చెప్పారు.

## ఇండియా - పోలెండుల పెక్కు విషయాలపై ఏకాభిప్రాయం

### శ్రీ స్వర్ణసింగ్ చర్చల ఫలితం

వార్సా, జులై 9— భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ నిన్న వార్సాలో పోలిష్ నాయకులతో లాంఛన ప్రాయంగా చర్చలు ముగించారు. ఈ చర్చలలో ఉభయ దేశాల మధ్య అభిప్రాయ సామీప్యం వున్న ద్వైపాక్షిక సహకారం విస్తృతికి అవకాశాల గురించి చర్చించారని భారత ప్రతినిధి చెప్పారు.

నిన్న ఉదయం పోలిష్ విదేశాంగ మంత్రి స్టీఫెన్ ఓల్జోస్కీతో శ్రీ స్వర్ణసింగ్ జరిపిన చర్చలు ప్రధానంగా అంతర్జాతీయ సమస్యలకు పరిమితమైనాయి. వియత్నాం సమస్య సత్వర పరిష్కారం అవసరమని ఉభయులు అభిప్రాయపడ్డారు.

కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి ఎడ్వర్డ్ గెరిక్‌తో, ప్రధాని జరోసివిచ్‌తో జరిపిన చర్చలలో శ్రీ స్వర్ణసింగ్ ద్వైపాక్షిక సంబంధాలు, భారత ఉపఖండం పరిస్థితి గురించి 90 నిమిషాలపాటు సమీక్షించారు.

# ప్రైవేటు కాలేజీల స్వాధీనానికి ఆర్డినెన్సు

## కేరళ ప్రభుత్వం నిర్ణయం

త్రివేండ్రం, జులై 8— మైనారిటీ కులాలకు చెందిన ప్రైవేటు కాలేజీలను తాత్కాలికంగా స్వాధీనం చేసుకొనడానికి ఒక ఆర్డినెన్సు తీసుకొనిరావడానికి కేరళ రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినట్టు తెలుస్తున్నది.

మైనారిటీ కులాలకు చెందని యాజమాన్యాలలో వున్న ప్రైవేట్ కాలేజీలను స్వాధీనం చేసుకోడానికి ఉద్దేశించిన ఆర్డినెన్సును ముందుగా రాష్ట్రపతికి ఆమోదం కోసం పంపడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.

ప్రైవేటు కాలేజీలను తాత్కాలికంగా స్వాధీనం చేసుకొనడానికి ఒక బిల్లును తీసుకొని రావడానికి కేరళ మంత్రివర్గం నేడు జరిగిన సమావేశంలో నిశ్చయించింది. కేరళ రాష్ట్ర హోంమంత్రి శ్రీ కె. కరుణాకరన్ నేడు జరిగిన రాష్ట్ర మంత్రివర్గ సమావేశానికి అధ్యక్షత వహించారు. సమావేశం అనంతరం ఆయన పత్రికా ప్రతినిధులతో మాటాడుతూ మంత్రివర్గ సమావేశంలో తీసుకొన్న నిర్ణయాల గురించి వివరించారు.

ప్రయివేటు కాలేజీల స్వాధీనానికి నిర్దేశించిన బిల్లుకు సంబంధించిన ముసాయిదాను తయారుచేసినట్లు ఆయన చెప్పారు.

## భూసంస్కరణలపై కేంద్రం నిర్ణయాలు

### వచ్చేనెల 15 వ తేదిలోపు వెల్లడి కాగలవట

బొంబాయి జులై 8— ఉన్నత స్థాయి కాంగ్రెసు భూసంస్కరణల కమిటీ సిఫారసుల ప్రాతిపదికపై వచ్చే ఆగస్టు 15 వ తేదీలోపు కేంద్ర ప్రభుత్వం భూసంస్కరణలపై స్థూలంగా నిర్ణయాలు గైకొంటున్నది.

ఈ సంవత్సరంలోపుగా ఇందుకు అవసరమైన శాసనాలను ఆమోదించవలసిందిగా రాష్ట్రాలను కోరగలమని కేంద్ర వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే మహారాష్ట్ర కాంగ్రెసు కార్యకర్తల శిక్షణ శిబిరంలో తెలిపారు.

## కుటుంబం నిర్వచనం

### కేంద్ర ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం వివరణ

న్యూఢిల్లీ, జులై 8— ఐదుగురు సభ్యులుగల కుటుంబం ప్రాతిపదికపై కాంగ్రెసు భూసంస్కరణల సంఘం తన శాసనాలను నిర్ణయించడాన్ని కేంద్ర ప్రణాళికా మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు సమర్థించారు.

కుటుంబం అంటే భార్య భర్త, ముగ్గురు మైనర్ పిల్లలు అని కాంగ్రెసు ఎన్నికల ప్రణాళికలోను, కేంద్ర భూసంస్కరణల సంఘం సిఫారసులలోను వుందని, అయితే దానిని సవరించవలసి వచ్చిందని అన్నారు.

అన్ని మతాలవారికి సమానంగా వర్తింప చేయడానికి ఈ సవరణ అవసర మైనదని అన్నారు.

హిందూచట్టం ప్రకారం మైనారిటీ పెళ్ళిగానే ఆ సి హక్కు వస్తుందని, ముస్లిములకు, క్రిస్టియనులకు ఇటి హక్కు రాదని అన్నారు.

న్యూఢిల్లీ, జులై 8— జమ్ము, కాశ్మీరు మొత్తం భూభాగం ఇండియాలో అంతర్భాగం కాబట్టి కడచిన డిసెంబర్‌లో మన సైన్యాలు స్వాధీనం చేసుకొన్న భూభాగం భారత భూభాగమవుతుందని కాశ్మీర్ ముఖ్యమంత్రి శ్రీ సయ్యద్ మీర్ ఖాసిం అన్నారు.



విశాఖపట్నం లయన్సు క్లబ్ నూతన అధ్యక్షుడు శ్రీ ఎస్. కృష్ణస్వామి

## ఇంజనీర్ల సంఘంతో విలీనీకరణకు విముఖత

### రాష్ట్ర ఇంజనీరింగ్ డిప్లొమాదార్ల సంఘం నిర్ణయం

విజయవాడ, జులై 8— పబ్లిక్ వర్క్సు రోడ్డు భవనాల శాఖలకు చెందిన ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్ డిప్లొమాదార్ల సంఘాన్ని రాష్ట్ర ఇంజనీరింగ్ అసోసియేషన్‌లో కలపకుండా వుండడానికి రాష్ట్ర ఇంజనీరింగ్ డిప్లొమాదార్ల సంఘం నేడు ఇక్కడ జరిగిన సంఘ కార్యవర్గ సమావేశంలో నిశ్చయించింది.

### తీర్మానాలు

సూపర్వైజర్లు, ఓవర్‌సీయర్ ఇంజనీర్లకు 12 నిష్పత్తిలో ప్రమోషన్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కార్యవర్గం సమావేశం ఒక తీర్మానం చేసింది.

ఎ. ఎం. ఐ. ఇ. లేక బి. ఇ. డిగ్రీ పొందిన సూపర్వైజర్లు అందరిని గెజిటెడ్ హోదా కలిగిన అసిస్టెంట్ ఇంజనీర్లుగాను, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగాను ప్రమోట్ చేయాలని ఇంజినీరింగ్ డిప్లొమాదార్ల సంఘ కార్యవర్గం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

1972-75 సంవత్సరాలకు వార్షిక డైరీ ప్రచురించడానికి సమావేశం నిశ్చయించింది.

## బ్రియోనీకి రాష్ట్రపతి రాక

బ్రియోనీ, జులై 8—రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడిక్కడకు వచ్చారు.

ఆయన యుగొస్లావియా అధ్యక్షునితో చర్చలు జరుపుతారు.

# గోదావరిపై పోలవరంవద్ద బ్యారేజి నిర్మాణం

## శాసనసభలో పలువురు సభ్యుల సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 8— గోదావరిపై పోలవరంవద్ద బ్యారేజి నిర్మించి, ఉభయ గోదావరి జిల్లాలలోని మెట్ట ప్రాంతాలకు, విశాఖపట్నం జిల్లాకు నీటి పారుదల సౌకర్యం కల్పించాలని, ఆ జిల్లాల శాసనసభ్యులు కోరగా తుంగభద్ర ఎగువ కాలువ రెండవదశను వేగంగా పూర్తి చేయాలని రాయలసీమ సభ్యులు, పోచంపాడు ప్రాజెక్టు నిర్మాణం సత్వరం పూర్తి చేయాలని తెలంగాణా సభ్యులు శాసనసభలో నేడు కోరారు.

ఇరిగేషన్ శాఖ పద్దులపై జరిగిన చర్చలో వారు పాల్గొంటూ పై విజ్ఞప్తి చేశారు.

ఈ మూడు ప్రాజెక్టుల విషయంలో ఒక ప్రాంతం ప్రాజెక్టులపై మరొక ప్రాంతం సభ్యులు కూడ శ్రద్ధను ప్రదర్శించారు.

నేడు మొట్టమొదట ప్రసంగించిన శ్రీ జి. కొండపనాయుడు (ఇం) కొవ్వూరి కాల్వ గండిపాలెం ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు ఎంతమాత్రం సరిపోవని, పోచంపాడు ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోవడం దురదృష్టకరమని అన్నారు.

పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలని శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు (కాం), శ్రీ ఎ. హనుమంతరావు (పి డి.), శ్రీ ఎ. ఆర్. అప్పారావు (కాం), శ్రీమతి ఎస్. విజయలక్ష్మి (కాం), శ్రీ వంకా సత్యనారాయణ (కమ్యూ) ప్రభృతులు గట్టిగా విజ్ఞప్తి చేశారు.

పశ్చిమ గోదావరి జిల్లాలో ఎర్రకాల్వ మీద జల్లేరుల ప్రాజెక్టుకు పచ్చే ఏడాది అయినా నిధులు కేటాయించాలని శ్రీ ఎ. హనుమంతరావు కోరారు. నాగార్జున పంపింగ్ పథకాన్ని చేపడితే, రైతులు ముందుగా అభివృద్ధి కనుక దానికి సిద్ధంగా వున్నారని ఆయన తెలిపారు.

శ్రీ ఎ. వెంకటరెడ్డి (కాం) మాట్లాడుతూ రాయలసీమ బ్రిటీషువారి కాలంనుంచి నిర్లక్ష్యానికి గురౌతున్నదని, ప్రారంభించి 25 ఏళ్ళు అవుతున్నా తుంగభద్ర ఎగువకాల్వ పథకం పూర్తికావడంలేదని విమర్శించారు.

ఈ కాల్వకు సిమెంట్ లైనింగ్ సత్వరం పూర్తిచేసి మరికొంత భూమికి నీటి సరఫరా చేయవచ్చునని, శ్రీశైలం ప్రాజెక్టుకు ప్రపంచ బ్యాంకి సహాయాన్ని పొందడానికి ప్రయత్నించాలని ఆయన అన్నారు.

శ్రీ జి. పైడయ్య (కాం) మాట్లాడుతూ తాము మూడుదఫాలుగా శాసనసభ్యుడుగా వుంటూ, ఎన్నో చిన్న ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించాలని ఎన్నిసార్లు ముఖ్యమంత్రికి మంత్రులకు, అధికారులకు విన్నవించుకొన్నా తమ నియోజకవర్గంలో ఒక చిన్న పనికూడా జరగలేదని అన్నారు.

రాదగడ్డ ప్రాజెక్టు తొడకండ్ల చెరువు మరమ్మతు తక్షణం చేపట్టాలని ఆయన కోరారు.

ఇరిగేషన్ పద్దులో రాయలసీమ ప్రాజెక్టులకు కేటాయించిన నిధులు ఎక్కడికీ చాలవని, తమ తాలూకాలో వర్షాలులేక ప్రజలు నానాబాధలు పడుతున్నారని అన్నారు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి (రిప) తమ ప్రసంగంలో ప్రభుత్వం ఒకేసారి అనేక ప్రాజెక్టులు ప్రారంభించి, దేనినీ పూర్తి చేయకపోవడం వల్ల నిర్మాణంలో జాప్యం జరిగి ఖర్చు పెరుగుతోందని, అన్ని ప్రాజెక్టులలోను వ్యయం, దుబారా పెరుగుదల, శీఘ్ర ఫలితాలు అందకపోవడం సామాన్యంగా పరిణమించిందని విమర్శించారు.

ఒక్కో ప్రాజెక్టు చేపట్టి పూర్తి చేస్తే, ప్రభుత్వ రాబడి పెరుగుతుందని, ఆ రాబడితో మరో ప్రాజెక్టు చేపట్టవచ్చునని ఆమె అన్నారు. నదీ జలాల వివాదాన్ని మంత్రి తమ ప్రసంగంలో ఎందుకు ప్రస్తావించలేదు ట్రిబ్యునల్ తీర్పు ఏమయిందని ఆమె ప్రశ్నించారు.

నిజాంసాగర్ ప్రాజెక్టు కాలువలలో పూడిక విపరీతంగా చేరిపోవడంవల్ల, నీరు అందక రైతులు ఇబ్బందిపడుతున్నారని ఆ పూడిక తీయడానికి అయ్యే ఖర్చుతో మరో ప్రాజెక్టు కట్టవచ్చునని ఆమె అన్నారు.

ప్రాజెక్టు అభివృద్ధికి విరాళాలు అడుగుతున్నారని ఆ ప్రాజెక్టుకింద వున్న ఆంధ్ర రైతులు మాత్రం ఇవ్వగారని, తెలంగాణావారు ఇవ్వలేకుండా వున్నారని ఆమె చెప్పారు.

శ్రీ ఎస్. రాములు (కాం) ప్రసంగిస్తూ: నల్లగొండజిల్లాలో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు చేపట్టాలని, లోగడ శంకుస్థాపన చేసిన రెండు పథకాలైనా వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. బుగ్గకాల్వ, రాముడు పథకాలు, చెన్నయ్యగూడెం ఆనకట్ట నిర్మాణాలను త్వరలోనే ప్రారంభించాలంటూ లోగడ ఒక కంట్రాక్టర్ పనిచేయకనే బిల్లు తీసుకున్నారని ఆయన ఆరోపించారు.

శ్రీ డి. వెంకటరెడ్డి (ఇం) ప్రసంగిస్తూ, ఇరిగేషన్ పద్దులో రాయలసీమకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. అనంతపురం జిల్లాలో రెండు మూడేళ్ళుగా వర్షాలులేక పంటలులేక రైతులు ఇతర ప్రజలు బాధలు పడుతున్నారని, వేలాది పండ్లతోటలు ఎండిపోయే ప్రమాదం ఏర్పడిందని, నీటి వసతులు వున్నచోట్ల చెరువులు నిర్మించాలని అన్నారు.

శ్రీశైలం ప్రాజెక్టు నీటిని పైలవరం ప్రాజెక్టుద్వారా రాయలసీమ జిల్లాలకు సరఫరా చేయాలని ఆయన కోరారు.

రాయలసీమ త్వరలోనే ఎడారిగా మారిపోతుందని భూగర్భ శాస్త్రవేత్తలు చెబుతున్నారు: ఎడారి అయిపోతే మాగతేం కావాలి, గిస్తూ, ఆంధ్రప్రదేశ్‌లో 60 శాతం వ్యవసాయ భూమిని అయినా 20 లేక 25 ఇండ్లలో ఇరిగేషన్ కిందికి తీసుకురావాలని, తరచు అనావృష్టికి గురయ్యే ఏడు జిల్లాలలో జాతీయ లక్ష్యానికి అనుగుణంగా 25 శాతం వ్యవసాయ భూములను ఇరిగేషన్ కిందికి తేవాలని సూచించారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి (కాం) ప్రసంగిస్తూ,

ప్రాజెక్టుల నిర్మాణ వ్యయం పెరిగిపోకుండా చూడాలని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇంజనీర్లకు ఇచ్చిన సౌకర్యాలను ఆయన ప్రశంసించారు ఇక డాక్టర్ ఇంజనీర్ల పద్ధతిని మార్చి శాశ్వత పద్ధతిని ప్రవేశ పెట్టినందుకు కూడా ఆయన ప్రభుత్వాన్ని అభినందించారు.

చీఫ్ ఇంజనీర్లను రాష్ట్ర ప్రభుత్వంలో ఎక్స్ అఫిషియో కార్యదర్శిగా నియమించే పద్ధతిని తిరిగి ప్రవేశ పెట్టాలని శ్రీనారాయణ రెడ్డి సూచించారు.

మాజీ మంత్రి శ్రీ ఎం.ఆర్. అప్పారావు (కాం) ప్రసంగిస్తూ, 20 కోట్ల రూపాయలు అదనంగా కేటాయించి అయినా నాగార్జున సాగర్ ప్రాజెక్టు కుడి కాలువను సత్వరం పూర్తిచేయాలని కోరారు.

పోలవరం బ్యారేజి నిర్మిస్తే, అనేక లక్షల ఎకరాలకు నీటి పారుదల సరఫరా లభించడమే కాకుండా విశాఖ నీటి అవసరాలు కూడ తీరుతాయని ఆయన అన్నారు.

శ్రీ పి. లక్ష్మణరావు (కాం), శ్రీమతి ఎం. సరోజనమ్మ, శ్రీ వెంకటబాపు (స్వ), శ్రీ బి. బసవన్న (ఇం) ప్రభృతులు కూడా చర్చలో పాల్గొన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ వంకా సత్యనారాయణ చర్చను ముగిస్తూ, ప్రాజెక్టుల నిర్మాణంలో దుబారా వివారించాలని సూచించారు. కంట్రాక్టర్ల గుప్పెటలో వున్న ఇంజనీర్ల ధోరణివల్ల దుబారా ఎక్కువగా జరుగుతున్నదంటూ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు కాల్వల నిర్మాణంలో ఎడమకాల్వ కొక పెద్ద కంట్రాక్టరు. కుడి కాల్వకొక కంట్రాక్టరు కూర్చుని గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారని, చిన్న చిన్న కంట్రాక్టర్లకు రానివ్వడంలేదని అన్నారు.

ప్రాజెక్టు అంచనాల పూర్తయ్యేలోగా కాల్వల నిర్మాణం, ఒక లిఫ్ట్ ఇరిగేషన్, పంటల వరకని నిర్ణయించి పూర్తి అయితే, పత్వర ఫలితాలు కలుగుతాయని ఆయన అన్నారు.

తుంగభద్ర ఎగువకాల్వ నిర్మాణంలో జరుగుతున్న అసాధారణ జాప్యాన్ని విమర్శిస్తూ, వెనుకబడిన, కరవు ప్రాంతమైన రాయలసీమకు మేలుచేసే ఈ ప్రాజెక్టుకు ఇన్నేళ్ళు జాప్యం చేయడం అన్యాయమని శ్రీ వంకా సత్యనారాయణ అన్నారు.

గోదావరిపై బ్యారేజి నిర్మించి తూర్పు, పశ్చిమ గోదావరిజిల్లాల మెట్ట తాలూకాలకు విశాఖకు నీటి సరఫరా చేయాలని ఆయన అన్నారు.

పెద్ద కంట్రాక్టర్లనుంచి తప్పించుకొనడానికి గాను డిపార్టుమెంటుగా ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రభుత్వమే నిర్వహించాలంటూ ఎనిమిట్లు, రిపైజా మిట్లు తయారులో అనేక అవకతవకలు జరిగి కోట్లాది రూపాయల నష్టం వస్తున్నదని ఆయన చెప్పారు.

## అగ్నిబాధితుల సహాయార్థం సినీ ప్రదర్శనలు

### శ్రీమతి జమున ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, జులై 8— గుడివాడ పట్టణ అందాన్ని చెడగొట్టడమే కాక తరచు అగ్ని ప్రమాదాలకు లోనయ్యే అవకాశం కలదని, మద్రాసులో వి మురికివాడలలో భవనాలు నిర్మించినట్టుగా ప్రతి పట్టణంలోను భవనాలను నిర్మించి శాశ్వత పరిష్కార మార్గానికి ప్రభుత్వం పూనుకొనాలని,విజయవాడ అగ్నిబాధితుల పునరావాస సహాయనిధికిగాను "విశాలాంధ్ర" ఆధ్వర్యాన నేటి మధ్యాహ్నం విజయటాకీస్‌లో తలిన చిత్ర ప్రదర్శనలకు ప్రారంభోత్సవం చేస్తూ ప్రసిద్ధ సినిమా నటి శ్రీమతి జమునా రమణారావు పేర్కొన్నారు.

అగ్ని ప్రమాదాలకు లోనుగాని పట్టణాలలో ప్రదర్శనలను ఏర్పాటు చేసివుంటే సముచితంగా వుండేదని; అగ్నిప్రమాదాలకు లోనైనవారి వద్దనుంచే మరల సహాయనిధి వసూలుచేయడం అంత మంచిదికాదేమోనని ఆమె అన్నారు.

చలనచిత్ర ప్రదర్శనలకు పౌరులు ప్రోత్సాహమిస్తున్నందుకు ఆమె అభినందించారు.

వసూలుచేసే 50 వేల రూపాయలు సద్వినియోగపడగలవనే ఆశాభావాన్ని ఆమె వెలిబుచ్చారు.

విశాలాంధ్ర జనరల్ మేనేజర్ శ్రీ టి. వెంకటేశ్వరరావు స్వాగతంచెప్పి, జూన్ నెలలో జరిగిన అగ్నిప్రమాదాలలో ఆరువేల కుటుంబాలవారు నిరాశ్రయులయ్యారని ఒక కోటి రూపాయలు నష్టపోయారని తెలియజేశారు.

సమావేశానికి శ్రీ పి. వి. రాఘవయ్య అధ్యక్షత వహించారు.

శ్రీ శంకరయ్య వందన సమర్పణం చేశారు.

ఈ సందర్భంలో "అడజన్మ" సినిమాను ప్రదర్శించారు.

## కృష్ణానదీ జలాల వివాదం: మైసూరు మంత్రి వివరణ

బెంగుళూరు, జులై 8— వచ్చే సంవత్సరం తొలి భాగంలో కృష్ణానదీజలాల వివాదంపై ట్రిబ్యునల్ తీర్పు రావచ్చునని మైసూరు మంత్రి శ్రీ చెన్నబసప్ప నేడు వెల్లడించారు.

కేసు విచారణ చరమ స్థాయికి చేరడం వలన సంప్రతింపుల జరపవలసిన అవసరంలేదనే దృష్టితో వున్నట్లు తెలిపారు.

# రాష్ట్రంలో కోటిరూపాయలతో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రం

## ఏర్పాటు చేస్తున్నట్టు శ్రీ ఎం.ఆర్.కృష్ణ ప్రకటన

హైదరాబాద్, జులై 8— ఆంధ్రప్రదేశ్‌లో కోటి రూపాయల ఖర్చుతో ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాల కార్పొరేషన్ చైర్మన్ శ్రీ ఎం. ఆర్. కృష్ణ నేడు ఇక్కడ ప్రకటించారు.

ఈ వ్యవసాయ క్షేత్రాన్ని ఖమ్మం జిల్లాలోని రెండువేల హెక్టార్లలో ఏర్పాటు చేస్తారని ఆయన చెప్పారు.

రాష్ట్రంలో ఈ మాదిరి వ్యవసాయక్షేత్రం ఇదే మొదటిది కాగలదని, ఈ నెలాఖరులో దీనికి ప్రారంభోత్సవం జరుగుతుందని శ్రీ ఎం. ఆర్. కృష్ణ చెప్పారు.

రాష్ట్ర వ్యవసాయం, అడవులు, పరిశ్రమల శాఖల మంత్రులతో వ్యవసాయక్షేత్రం స్థాపనకు కావలసిన స్థల నిర్ణయం గురించి చర్చలు జరిపినట్లు ఆయన చెప్పారు.

# ముఠుగునీటి పథకాలకు 10 కోట్లు వ్యయం

## శాసనసభలో రాష్ట్ర మంత్రి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, జులై 8— డెల్టా ప్రాంతంలో పెన్ను వసూళ్ళు ఈ సంవత్సరం బాగాజరిగియంటూ, ఈ ఏడాది డ్రైనేజి పథకాల పనులు చురుకుగా జరిగేట్టు ప్రభుత్వం తగిన ఏర్పాట్లు చేయగలదని మీడియం ఇరిగేషన్, డ్రైనేజి శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి నేడు శాసనసభలో హామీ ఇచ్చారు.

ఇరిగేషన్ శాఖ పద్దులపై జరిగినచర్చలో సభ్యులు ప్రస్తావించిన తమ శాఖకు సంబంధించిన అంశాలకు మంత్రి సమాధానమిస్తూ, ఈ ఏడాది పనికొచ్చేవరకు డ్రైనేజి పనులు జరుగగలవని ఆయన చెప్పారు.

రైతులు డ్రైనేజి సెస్సు చెల్లిస్తున్నారని, ఇందుకొక సెస్సు బోర్డు కూడా ఏర్పాటైందని, వచ్చే నవంబరు, జూన్ నెలల మధ్య జరగవలసిన పనులకు ఈ బోర్డు నిర్ణయించగలదని ఆయన తెలిపారు.

సెస్సు వసూళ్ళలో మూడుకోట్ల బకాయిలున్నాయని, ఈసారి జిల్లా కలెక్టర్లు శ్రద్ధ తీసుకొని అన్నిటికి రెండురెట్ల బకాయిలు వసూలు చేశారని వచ్చే సీజన్‌లో పదికోట్ల మేరకు పనులు జరగగలవని అదనంగా జీవితభీమా సంస్థనుంచి కూడా ఋణ సహాయం పొందడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని మంత్రి చెప్పారు.

డ్రైనేజి పనులన్నీ సెస్సు వసూళ్ళ ద్వారా వచ్చే రాబడిమీదనే జరగాలని ప్రభుత్వం ఏమి ఖర్చుపెట్టే స్థితిలో లేదని ఇదివరకే ప్రభుత్వం అయిదుకోట్ల 76 లక్షల ఖర్చుపెట్టిందని శ్రీ బసిరెడ్డి చెప్పారు.


# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## ప్రజాపనుల శాఖ, రహదార్లు మరియు భవనముల శాఖ

# చిట్ టెండరు నోటీసు

నెం. 7/డి1/32-73.

ఈ దిగువ పేర్కొనబడిన పనికి లమ్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపైన శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, రహదార్లు మరియు భవనములశాఖ కాకినాడ సర్కిలు, కాకినాడ వారిచే సీలు వేసిన టెండర్లు నమోదు చేయబడిన పనికిదురుగా పదహారించిన తరగతులకు చెందిన కంట్రాక్టర్ల వద్దనుండి మరియు పేరుపొందిన కంపెనీల వద్ద నుండి ది. 18-8-72 సాయంత్రము 3.00 గంటలవరకు తీసుకొనబడును. అదే రోజున 3.30 గంటలకు టెండర్లు తెరువబడును.

| క్రమ సంఖ్య | పని పేరు | ప్రథమదరా వతుసొమ్ము | ధరావతుసొమ్ము ఎవరి ఖాతాకు జమకట్ట వల యును | టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతో సహా | పని పూర్తిచేయు కాలము | కంట్రాక్టరు తరగతి |
|---|---|---|---|---|---|---|
| 1. | విజయవాడ - విశాఖపట్నం రోడులో కి మీ. 164.5 నుండి 194.5 వరకు (జాతీయ రహదారి 5) మైలు 370/0 నుండి 388/6 వెడల్పు చేయుటకు, గటి పరచుటకు పని విభాగము: బ్లాకు టాప్ (హాట్ మిక్సు యంత్రము సహాయముతో.) (మూడవ పిలుపు) | రూ. 71,000 | ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) తుని | రూ. 103/- | 18 మాసములు | మొదటి తరగతి |

టెండరు ఫారములకొరకు దరఖాస్తులు శ్రీ సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి. రహదార్ల భవనముల శాఖ, కాకినాడ వారికి పంపుచు వాటితోపాటు చలాను నిర్దేశించబడిన మొత్తమునకు "పి డబ్ల్యు. డి-III అదర్ రెమిట్టెన్సు" జమకట్ట పైన పేర్కొనబడిన ఆయా మొత్తమును ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌వారికి జమచేసి వాటిలో నమోదుచేయబడిన ధృవపత్రము నకలు పంపవలెను. ది. 7-8-72 సాయంత్రము 5-00 గంటలలోపున చేరునట్లు పంపవలెను. టెండరు పత్రములు 8-8-72 నుండి ది. 14-8-72 వరకు శ్రీ సూపరింటెండింగు ఇంజనీరు, పి డబ్ల్యు డి, రహదార్లు మరియు భవనములశాఖ, కాకినాడ సర్కిలు, కాకినాడ వారినుండి పొందవచ్చును.

శ్రీ సూపరింటెండింగు ఇంజనీరువారు, ఏ కారణమువలననైనను, తగిన విధముగా నిరూపించవలసినవసరము లేకయే, తమ ఇష్టమునకు ఏ టెండరునైనను తిరస్కరించుటకు అధికారమును పొందియున్నారు. ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రములకొరకు జమచేసిన సొమ్ము వాపసు ఇవ్వబడదు. టెండరు పత్రములు పోస్టుద్వారా పంపబడవు.

సం॥ పి. వెంకన్న,
సూపరింటెండింగు ఇంజనీరు రహదార్లు భవనముల శాఖ,
ఇన్‌ఛార్జ్, కాకినాడ సర్కిలు, కాకినాడ.



# ఇండియన్ ఎయిర్‌ఫోర్సులో రిక్రూట్‌మెంట్

టెక్నికల్ ట్రేడులలో ఎయిర్‌మన్‌గా తగిన అభ్యర్థులను ఎన్నుకొనుటకు రిక్రూట్‌మెంట్ ప్రోగ్రాం దిగువ షెడ్యూలు ప్రకారము జరుగును.

| తేదీ | కాలము | టెస్టు మరియు ఇంటర్వ్యూ జరుగు చోటు |
|---|---|---|
| 18-7-1972 మంగళవారం | 08.00 గం. | ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆఫీసు, విజయవాడ. |

అర్హతలు: (ఎ) ఆంధ్రప్రదేశ్‌కు మాత్రమే చెందివుండాలి.
(బి) టెస్టింగ్ తేదీనాటికి 16 మరియు 19½ సంవత్సరముల వయస్సు కలిగివుండాలి. (1-11-52కు ముందుగాను మరియు 18-7-56 తర్వాత జన్మించిన అభ్యర్థులు అనర్హులు.) (సి) విద్యార్హతలు ఫిజిక్సు, కెమిస్ట్రీ, లెక్కలతో మెట్రిక్యులేషన్/హయ్యర్ సెకండరీ/ఎస్.ఎస్.సి./ఎస్.ఎస్.ఎల్.సి. విద్యార్హతలకు ఐ.టి.ఐ./టెక్నికల్ ట్రైనింగ్‌లతో అదనంగా కలిగివున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఇంగ్లీషు వ్రాయనూ, చదువనూ బాగా తెలిసియుండుట అవసరము. ఫైనల్ స్కూలు ఎక్జిక్యూటివ్ లెక్కలు, ఫిజిక్సు, కెమిస్ట్రీ, ఇంగ్లీషులో మంచి మార్కులు తెచ్చుకున్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

కనీస శారీరక స్థితి:
(ఎ) ఎత్తు 152.40 సెం.మీ. (5') (బి) బరువు: 47.67 కి.గ్రా (105పౌ) (సి)ఛాతి. 76.20 సెం.మీ. (30") గాలి పీల్చినపుడు 81.28 సెం.మీ. (32"), చూపు, వినికిడి మరియు మామూలు ఆరోగ్యము సరియైనస్థితిలో వుండాలి.చెవులువరిశుభ్రంగావుండాలి.

జీతము & అలవెన్సు

| శిక్షణ కాలములో | శిక్షణ తర్వాత |
|---|---|
| ఉచిత ఆహారము, వసతి, దుస్తులు, క్రీడలు, మెడికల్ ట్రీట్‌మెంటు వగైరాలతో నెలకు జీతము రు. 148/- | ఉచిత ఆహారము, వసతి, దుస్తులు, క్రీడలు, మెడికల్ ట్రీట్‌మెంటు వగైరాలతో బేసిక్ జీతము & అలవెన్సులు నెలకు రు. 206/-లు. ఆ తర్వాత మాస్టర్ వారంటు ఆఫీసరు రాంక్ వరకు ప్రమోషనుతోపాటు నెలకు రు.513/- |

సర్వీసు షరతులు, నిబంధనలు: 55 సంవత్సరముల వయస్సువరకు పొడిగించబడునట్లు 6 సంవత్సరముల రిజర్వుసర్వీసుతో 15 సంవత్సరముల రెగ్యులర్ సర్వీసు. సెలవు సౌకర్యాలు: ఉచిత రైల్వే వారంటు మరియు ఇతర ప్రయాణ కన్సెషన్‌లతో సర్వీసు ననుసరించి 60 రోజులు సాంవత్సరిక మరియు 30 రోజులు కాజువల్ సెలవులు.

కావలసిన సర్టిఫికెట్లు: (ఎ) ఒరిజినల్ బొర్తు అండ్ ఎడ్యుకేషన్ (మెట్రిక్/ఎస్.ఎస్.ఎల్.సి./హెచ్.ఎస్.సి./ఎస్.ఎస్.సి) సర్టిఫికెటు మరియు మార్కులషీటు/మెమొరాండం ఆఫ్ మార్కులు. (ట్రాన్సుఫర్ సర్టిఫికెట్ అంగీకరించబడదు).
(బి) గత ఆరు మాసాలలో గెజిటెడ్ ఆఫీసరు / హెడ్మాస్టరు / ప్రిన్సిపాల్ చే సంతకము చేయబడిన సద్వర్తన సర్టిఫికెటు.
(సి) ఆంధ్రప్రదేశ్ కాకుండా ఇతర రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులు దిగువ సర్టిఫికెట్లు దాఖలుచేయాలి. (I) తల్లిదండ్రులు ఆంధ్రప్రదేశ్‌లో పనిచేస్తున్నట్లయితే వారు పనిచేసే ఆఫీసు/యూనిట్ అధికారినుంచి తత్సంబంధమైన సర్టిఫికెటు.
(II) శాశ్వతంగా ఆంధ్రప్రదేశ్‌లో నివసించినచో సంబంధిత మేజిస్ట్రేట్ నుంచి తత్సంబంధమైన సర్టిఫికెటు.

నోటు: పై తెల్పిన సర్టిఫికెట్లు ఒరిజినల్‌లో దాఖలు చేయనున్న అభ్యర్థులు టెస్టులకు హాజరగుటకు అనుమతించబడరు. (2) ఒకసారి హాజరై సెలక్టుకాని అభ్యర్థులు చివరి టెస్టు తేదీనుంచి మూడు నెలలు పూర్తి అయిన తర్వాతనే తిరిగి హాజరుకావచ్చును.

సెలక్షను: అభ్యర్థి సామర్థ్యత, అభిరుచి ఆధారపడు టెస్టులలోను, ట్రేడులలో సెలక్షను జరుగును. రిక్రూటింగ్ ఆఫీసులో నిర్వహించబడు వివిధ టెస్టులలో అతను చూపిన నైపుణ్యాన్నిబట్టి ఇది క్రోడీకరించబడును. రిక్రూటింగ్ ప్రదేశములో అప్రోప్రియేట్ టెస్టులు మరియు మెడికల్ పరీక్షలు వారం రోజులపాటు కొనసాగించబడును. పరీక్షలు వ్రాయడానికి పెన్నులు, పెన్సిళ్లు (రెండూను) తెచ్చుకోవాలి. లంచ్/టిఫిన్ కూడ తెచ్చుకోవాలి. భోజనవసతి ఏర్పాట్లు స్వయంగా చూచుకోవాలి. మొదటిరోజున అంగీకరించబడిన అభ్యర్థులు మాత్రమే ఆ తర్వాత రోజులలో టెస్టుచేయబడును.

davp 682(90) / 72.



# డిపార్టుమెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జి

## (న్యూక్లియర్ ఫ్యూయెల్ కాంప్లెక్సు)

అడ్వర్‌టైజ్‌మెంట్ నెంబరు ఎన్. ఎఫ్. సి/7/1972

హైదరాబాద్‌లోని న్యూక్లియర్ ఫ్యూయెల్ కాంప్లెక్సులో క్రింద వివరించిన ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుచున్నవి. కడపటి తేది 25-7-1972 ప్రాజెక్టు ఛార్జీలు ఎస్టాబ్లిష్‌మెంటులో వున్న ఈ ఉద్యోగాలు కేవలం తాత్కాలికమైనవి. వర్క్ ఛార్జీడ్ ఎంప్లాయిమెంటు కాలంలో తృప్తికరంగా కనుగొనబడినవారి ఉద్యోగాలు, ప్రాజెక్టు పని పూర్తి అయిన తరువాత రెగ్యులర్ పోస్టులకింద మార్చే విషయం పరిశీలించే అవకాశంవుంది.

1. ఫోర్మన్ (డి/సి) జీతము రు. 170-10-200 రు. 150-5-177-205-ఇబి-7-240 ఇవిగాక మామూలు అలవెన్సులు.

వయస్సు: 30 సంవత్సరాల లోపు.

అర్హతలు: ఎస్. ఎస్. ఎల్. సి లేదా ఐ. టి. ఐ. (వెల్డింగ్) సర్టిఫికెట్‌లో తత్సమానమైన ప్లెయిన్ లెవ్ ఎల్ టి. ఐ. టి. వెల్డింగ్‌లో మూడునుంచి ఆరు సంవత్సరాల వరకు అనుభవము కెమికల్ ప్లాంట్లులో ఫాబ్రికేషన్ ఎరక్షన్‌లో అనుభవమువుంటే ప్రాధాన్యత చూపబడుతుంది.

II ఫోర్మన్ (బి) జీతము రు. 130-5-175. కనీస అర్హతలు: సైన్సు సబ్జక్టులో పి.యు.సి. పరీక్షలో రెండవ తరగతి ఉత్తీర్ణత కెమికల్ మెటలర్జికల్ లేబొరేటరీ లేదా ప్లాంటులో మూడు సంవత్సరాల అనుభవము.

మాజీ సైనికులు, వెనుకబడిన తరగతులు, తెగలకు చెందిన అభ్యర్థులు దొరికిన ఎడల, వారి నిమిత్తం రిజర్వుచేయదగిన మేరకు ఖాళీల సంఖ్యను రిజర్వుడుగా పరిగణించి పూరించటం జరుగుతుంది పరీక్షకు లేదా ఇంటర్వ్యూకు ప్రయాణపు ఖర్చులను చెల్లించడం జరగదు.

తెల్ల కాగితంపై ఈ కింద పేర్కొన్న వివరాలను తెలుపుచేస సీనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, న్యూక్లియర్ ఫ్యూయెల్ కాంప్లెక్సు, నల్లపల్లి, మౌలాలి దగ్గర, హైదరాబాద్-40 (ఆంధ్రప్రదేశ్) అనే చిరునామాకు పంపవలసి వుంటుంది.

1. ఉద్యోగము, 2. అడ్వర్‌టైజ్‌మెంటు నెంబరు మరియు ఉద్యోగము కేటగిరి 3. పూర్తిపేరు (ఇంటి పేరుతో మొదలుపెట్టి క్యాపిటల్ లెటర్స్‌తో రాయాలి) 4. పుట్టిన తేదీ 5. జాతి 6. వివాహమైనదా లేదా? 7. ఉత్తర ప్రత్యుత్తరాల నిమిత్తం పూర్తి చిరునామా 8. శాశ్వత ఇంటి చిరునామా 9. వెనుకబడిన తరగతుల/తెగలకు చెందినట్లయితే అది ఉదహరించాలి 10. అర్హతలు పాసు అయిన అన్ని పరీక్షలను సంవత్సరాలతో దయచేసి ఉదహరించి, మార్కుల శాతాలు జతచేయాలి

11. అనుభవము (వుంటే అప్రెంటిస్‌షిప్‌తో కలిపి. ఎంప్లాయర్ పేరు, వుద్యోగములో వున్న కాలము, బాధ్యతల స్వభావము, తీసుకున్న జీతము) 12 (ఎ) డిపార్టుమెంటు ఆఫ్ అటామిక్ ఎనర్జీకిగాని, లేదా ఎన్. ఎఫ్. సి. కి గాని సంబంధించిన ఏటువంటి శాఖలో ఏటువంటి వుద్యోగాలకైనా లోగడ దరఖాస్తు చేసివున్నారా? అటువంటిపక్షం, దయచేసి వాటి వివరాలు పేర్కొనండి (i) మిమ్మల్ని ఇంటర్వ్యూ చేయడం జరిగిందా? (ii) సమాధానం "అవును" అయిన పక్షంలో అది ఏ వుద్యోగానికి (అడ్వర్‌టైజ్‌మెంటు నెంబరు ఉదహరించండి). (iii) ఇంటర్వ్యూ ఫలితము, (బి) అటామిక్ ఎనర్జీ డిపార్టుమెంటునుంచి ఏటువంటి స్కాలర్‌షిప్ అయినా పొందడంకాని పొందుతుండడంకాని జరిగిందా? అటువంటి పక్షంలో వివరాలు పేర్కొనండి.

13. పెన్షనుదారు అయిన పక్షంలో పెన్షను, గ్రాట్యుయిటీకి సంబంధించిన వివరాలు పేర్కొనండి. 14. మీ దరఖాస్తుకు మద్దతుగా మీరు పేర్కొనాల్సి వున్న ఇతరేతర సమాచారం.

దరఖాస్తుతోపాటు ఈ కింది డాక్యుమెంట్లు పంపవలసి వుంటుంది.

1) వయస్సు, పుట్టిన తేదీ, అర్హతలు (విద్యా, సాంకేతిక సంబంధమైనవి,) అనుభవము- వీటికి మద్దతు నిచ్చే సర్టిఫికేటు. టెస్టిమోనియల్సు కాలాను అటెస్టెడ్ కాపీలు (ii) కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన ఇద్దరు గెజిటెడ్ ఆఫీసర్ల వద్దనుంచి పొందిన సద్వర్తన సర్టిఫికెటు (iii) అవసరమైన చోటు అనుసరించే: అర్హత కల్గిన అధికారి నుంచి పొందిన వెనుకబడిన తరగతులు లేదా తెగలకు చెందినట్లు ధృవీకరించే సర్టిఫికెట్.

ప్రభుత్వ సర్వీసులో పబ్లిక్ అండర్‌టేకింగ్ ఉద్యోగాలలో వున్న వ్యక్తులు ప్రాపర్ ఛానల్ ద్వారా దరఖాస్తులను పంపుకోవాలి

ఉద్యోగానికి సంబంధించిన ప్రతి కేటగిరికి ప్రత్యేక దరఖాస్తులను పంపుకోవలసి వుంది.

davp 645(97)72

చందా రేట్లు
[illegible]
5-50 [illegible]
16-50 [illegible]
32-25 [illegible]
64-50 [illegible]
ఆంధ్రజ్యోతి, పో.బా. నెం. 712, విజయవాడ-10

# ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి కార్యాలయము
పోస్టు బాక్సు నెం. 712 — విజయవాడ-10
ఫోను నెంబర్లలో మార్పు
బిజినెస్ మేనేజరు — 73601
ఎడిటోరియల్ బోర్డు — 74212
అడ్వరుటైజుమెంటు సెక్షన్ — 74343

# ఆంధ్ర, తెలంగాణా ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షా ఫలితాలు

హైదరాబాద్, జులై 9—

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో 1972 ఏప్రిల్‌లో జరిగిన ఇంటర్మీడియెట్ పబ్లిక్ పరీక్షలలో ఈ దిగువ నంబర్లుగల అభ్యర్థులు ఉత్తీర్ణులైనటు ప్రకటించారు

## ఆంధ్ర ప్రాంతం

### ఫస్టు డివిజన్

66 68 132 298 398 418 526 37 600 36 934

1087 246 52 364 406 78 517 21 28 42 49 56 64 828 916

2157 60 79 207 24 40 59 70 84 553 54 58 72 618 48 729 48 92 807

3034 35 43 49 277 456 634 41 46 782 814 27 42 44 942 50 57

4095 105 33 40 44 64 65 67 90 208 10 545 635 757 59 865 75 82 86 919 21 28

5071 202 13 17 20 49 66 426 28 32 35 36 38 43 46 50 53 56 57 58 61 64 65 66 67 68 70 72 76 77 91 92 93 95 96 98 513 17 43 48 897 902 14 20 77

6131 34 51 55 78 303 04 05 13 15 545 47 71 88 89 767 88 90 97 836 84 952 90

7189 95 203 04 22 38 54 69 502 11 16 20 21 22 27 48 55 60 61 68 76 78 82 83 86 690 710 39 45 804 988 95

8138 48 50 79 306 26 37 582 678 80 93 953

9028 238 41 46 49 52 53 54 56 57 60 61 62 63 64 67 68 69 70 71 72 75 81 83 86 87 94 95 96 98 99 303 04 05 06 07 08 09 నుండి 14 16 19 21 22 24 25 నుండి 28 30 32 నుండి 38 43 46 49 52 57 58 65 69 నుండి 72 74 81 86 88 90 92 నుండి 95 98 400 01 07 09 10 11 13 15 16 17 20 21 24 25 26 29 36 39 41 43 45 నుండి 50 52 53 55 57 58 59 62 64 66 76 78 80 638 50 52 53 55 68 72 87 88 91 96 99 708 09 12 19 77 81 to 84 86 88 93

10008 12 23 24 25 106 27 286 373 543 50 54 67 81 86 625 26 754 896 912 29 30 35 49 65

11121 23 28 38 43 50 62 71 78 83 89 94 201 326 58 59 492 512 53 871 83 992

12017 29 44 51 52 61 322 24 63 549 60 70 83 84 85 91 94 615 31 32 47 53 706 61 70 817 36

13072 86 125 30 50 76 80 88 99 389 92 96 413 32 68 527 51 53 57 76 84 85 757 894 905 12 25 32

14113 19 37 43 45 50 61 72 96 211 626 29 40 48 54 91 99 750 938 43 44 46 57

15094 223 28 342 478 95 636 43 868 71 74 75 79 80 942 54 59

16122 53 59 276 371 389 90 93 616 861 62 67 69 70 72 76 95 965 69 86

17129 31 89 292 491 531 756 820 954 81 82

18030 32 37 80 158 469 77 78 79 82 509 11 87 882 930 37

19070 275 370 71 73 621

20000 229 374 652 897 99 901 14 81 86

21231 65 418 31 516 21 606 31 902 76 79

22037 96 233 551 638 47 722 99

23084 107 286 305 410 15 16 53 56 538 664 828 982 85 98

24034 45 68 72 127 200 16 30 634 40 97 752 54 65

25021 234 45 52 60

### సెకండ్ డివిజన్

7 9 11 12 16 19 21 22 24 46 55 61 74 85 91 97 123 24 25 33 36 37 46 56 65 243 90 300 01 05 09 18 27 34 36 52 62 68 82 417 72 75 511 15 16 18 20 32 33 34 35 55 73 75 77 88 96 97 614 24 28 710 840 907 10 11 13 14 19 33 90 95 98 99 1000

1024 54 74 88 102 76 249 51 54 375 93 94 95 418 40 42 50 52 53 61 67 69 87 93 506 10 11 12 29 34 35 53 55 59 66 74 75 633 727 91 817 23 24 29 31 33 36 64 77 79 84 93 911 26 49 69 74

2054 98 155 62 64 65 66 70 71 72 81 90 91 96 201 03 05 06 09 10 15 18 21 26 29 30 41 44 61 69 86 94 311 16 57 67 70 72 74 85 86 87 411 18 20 27 30 34 41 47 48 72 510 27 55 56 60 63 69 77 82 83 84 600 19 24 33 34 36 38 39 50 716 18 24 25 30 49 50 55 59 60 66 67 69 71 75 78 79 84 88 89 93 94 95 800 09 14 16 49 65 7 2940

3002 03 04 05 06 08 10 12 13 19 23 25 32 33 36 37 39 40 41 42 44 45 46 47 48 50 52 54 57 59 61 62 63 128 220 21 40 79 80 91 94 99 301 02 27 31 38 40 42 47 80 96 418 23 54 57 59 65 80 541 44 90 91 94 606 25 32 49 93 711 48 83 85 88 91 95 96 802 04 05 13 28 29 33 38 43 49 60 66 86 96 928 35 52 61 77 78 84 86 87 88 3991

4003 04 14 21 42 44 78 97 98 136 37 43 51 56 86 92 95 207 13 45 75 95 334 60 74 401 43 514 21 28 39 46 51 605 19 21 55 56 727 32 34 42 60 63 65 70 78 822 32 61 67 69 71 79 83 87 800 04 11 13 14 20 23 25 26 27 30 34 35 42 43 45 51 64 66 81 85 93 4996

5003 04 12 28 38 42 50 57 89 90 91 94 104 92 95 206 07 15 16 21 26 27 28 30 33 34 42 48 55 57 58 63 69 330 80 82 429 30 31 33 34 40 41 42 45 47 48 49 51 52 54 60 63 73 75 78 79 80 81 82 84 87 89 90 94 97 506 08 09 12 15 19 20 21 23 30 32 36 39 41 47 52 57 63 65 66 68 69 86 87 88 90 92 93 95 96 600 04 05 06 25 51 62 63 66 72 73 74 79 80 81 82 83 92 95 704 28 29 33 43 807 09 15 89 90 92 93 94 96 98 901 07 08 11 17 39 61 62 64 69 72 5973

6001 19 34 80 133 40 41 72 79 212 21 82 88 306 10 19 62 88 404 05 08 39 507 12 17 31 33 35 86 618 50 704 65 72 75 77 82 803 09 13 27 32 38 39 57 60 70 71 75 77 78 82 88 900 02 03 12 25 38 54 72 76 77 78 80 81 92 94 6999

7016 31 64 74 75 83 88 93 170 74 82 84 88 90 211 15 17 20 24 29 43 50 53 62 66 67 68 70 72 74 75 87 94 303 13 18 27 30 47 51 97 410 99 503 06 10 12 15 17 18 24 28 29 34 36 37 40 41 43 45 46 50 నుండి 54 56 నుండి 59 63 64 65 71 74 77 80 84 85 88 నుండి 93 98 99 605 35 40 56 58 75 78 705 08 28 40 47 48 50 81 802 99 949 56 68 70 90 94 7999

8006 07 12 13 24 28 31 32 39 44 47 48 52 131 41 42 44 45 49 53 55 67 68 69 71 74 75 78 81 83 86 88 92 202 15 38 311 13 27 32 35 41 77 426 28 77 79 80 81 83 93 97 500 02 30 34 35 37 45 49 50 72 74 84 86 90 33 94 97 617 23 40 43 55 63 65 94 700 70 806 12 13 57 58 78 79 85 87 91 92 93 97 99 904 05 06 18 37 44 57 58 60 63 64 67 70 71 74 81 8985

9003 42 47 55 61 107 41 90 216 36 37 43 48 51 55 59 65 66 74 76 78 79 82 84 85 91 92 93 97 315 18 20 23 41 42 44 45 48 50 51 54 56 59 61 64 67 68 73 78 83 84 85 87 89 91 96 97 99 402 04 05 06 08 12 14 18 19 22 23 27 28 30 31 32 34 35 38 40 44 51 60 61 63 65 67 68 70 73 75 77 90 501 02 08 11 12 24 26 32 35 39 41 44 46 51 60 66 67 71 72 77 79 81 82 84 85 86 87 90 91 96 606 07 14 25 26 32 40 47 48 51 57 58 70 71 74 75 76 77 78 80 నుండి 86 89 90 92 నుండి 95 97 98 700 నుండి 04 06 07 10 11 13 14 16 17 18 22 24 25 26 28 29 45 46 48 49 53 54 56 59 65 67 69 నుండి 76 78 79 80 85 87 89 నుండి 92 94 800 09 15 70 79 85 86 89 901 03 29 51 55 60 62 63 64 68 74 76 78 79 92 94 9997

10002 03 07 09 10 11 14 19 22 26 30 31 35 36 40 42 44 66 103 05 07 09 15 24 25 28 30 31 37 38 45 46 49 50 51 53 57 70 71 73 74 77 78 80 82 86 88 93 201 03 37 57 58 59 89 92 93 94 98 99 300 08 39 42 58 78 412 35 37 537 38 41 44 45 51 53 57 59 65 70 73 88 90 94 602 05 08 11 21 22 23 29 31 34 38 59 77 84 714 18 33 38 52 58 63 68 69 72 74 91 823 25 35 40 43 64 69 73 78 79 94 902 07 14 25 37 38 43 54 55 58 63 67 77 81 83 94

11004 10 13 19 103 22 33 41 51 66 67 70 80 85 87 90 92 93 200 07 08 17 25 38 39 41 54 63 66 69 77 85 88 90 94 313 14 21 22 69 72 79 411 51 72 74 77 78 97 500 25 35 36 46 629 46 52 56 63 65 75 93 701 02 41 69 70 78 811 25 34 46 63 65 68 904 07 19 44 46 61 62 71 72 73 75 76 87 90 96

12004 05 07 10 11 13 15 16 18 19 20 22 23 24 31 34 35 40 45 47 50 53 54 62 64 66 88 109 11 15 16 18 22 23 27 31 36 38 40 41 91 208 10 17 23 33 37 38 95 319 20 25 65 70 82 88 98 403 08 43 45 63 516 43 50 53 56 58 93 629 33 35 46 68 85 700 20 21 23 25 44 47 54 64 65 66 72 86 94 838 44 50.

13084 92 93 94 99 122 23 45 51 53 58 59 61 63 65 70 73 75 77 78 89 97 200 01 02 08 14 20 47 300 45 87 401 09 14 20 21 24 25 27 28 30 48 52 55 63 66 69 71 75 79 82 96 505 07 09 20 21 22 28 32 36 44 45 50 52 54 56 58 61 66 68 71 75 77 81 83 89 93 602 17 28 31 36 69 83 729 31 46 63 65 67 68 70 79 90 94 824 30 37 43 67 72 80 92 99 901 03 07 13 14 15 16 22 24 26 33 36 38 39 45 46 56 67 71 72 81 86

14004 31 32 46 47 94 95 112 22 24 27 30 31 33 36 38 40 42 47 62 63 69 70 73 74 79 82 90 203 04 08 09 10 16 17 223 40 51 52 89 339 40 70 71 74 88 96 97 98 408 24 620 30 49 50 52 65 67 93 97 704 11 22 37 41 54 61 65 73 92 804 60 919 20 39 45 49 56 62 69 78 82 83 93 96

15055 57 64 81 91 96 106 11 12 34 36 43 45 83 87 204 05 12 20 71 91 316 55 64 67 70 74 75 84 85 95 403 09 42 76 80 83 84 87 91 95 500 01 02 18 22 53 63 64 606 11 13 23 28 37 38 39 49 56 66 704 05 17 30 34 36 37 38 50 52 61 62 71 75 76 89 91 95 807 31 63 64 66 67 69 70 72 78 85 87 88 91 97 99 900 02 05 06 07 09 10 16 20 21 34 41 52 90 91

16074 86 105 13 19 22 27 31 38 40 41 42 44 45 46 78 202 06 09 10 17 25 27 31 36 41 49 52 59 60 73 80 82 85 330 32 33 34 35 40 47 50 73 74 76 78 79 84 86 403 06 08 10 20 21 26 28 30 33 38 39 40 49 52 60 65 518 26 50 63 70 601 11 25 36 44 60 69 88 801 64 80 82 83 85 91 900 43 63 64 72 74 75 76 78 79 80 88 89 95

17004 05 11 14 18 38 44 47 49 102 24 32 36 41 46 78 83 90 233 43 45 63 84 89 304 11 25 449 52 59 60 64 68 69 70 73 77 81 85 87 88 90 95 96 97 98 516 19 21 23 నుండి 30 32 33 నుండి 37 39 45 46 48 49 57 66 75 81 96 98 604 95 706 10 54 77 78 79 87 90 95 802 03 10 12 15 17 25 26 28 32 35 39 42 43 45 53 70 928 37 41 42 43 44 50 52 64 65 92

18008 23 24 36 60 76 86 98 106 10 16 19 20 28 206 323 39 53 77 400 74 80 84 85 88 90 91 97 501 04 06 10 20 21 25 32 56 73 77 86 93 96 99 600 01 07 15 25 56 61 82 96 721 29 56 67 83 829 48 93 97 900 06 08 10 12 15 23 25 31 33 38 39 41 42 44 47 48 68 84

19017 25 38 42 64 66 72 100 48 64 67 68 74 90 202 70 71 73 78 80 84 85 90 91 92 95 329 31 40 41 43 57 63 72 75 403 64 66 73 553 68 81 87 601 06 15 23 49 58 74 894 902 11 25 42 46 58 68 78 83

20001 06 08 19 30 45 53 54 57 72 93 95 115 213 17 19 20 22 27 32 39 43 45 53 55 64 72 80 338 76 85 96 413 21 24 35 36 73 507 10 16 55 65 756 60 821 93 94 96 900 03 04 11 13 15 17 18 19 20 21 24 25 29 31 33 45 77 80 82 83 85 87 88 89 90 నుండి 93 95 నుండి 99

21002 నుండి 06 09 10 18 25 28 34 38 50 71 79 80 90 100 26 30 37 46 63 83 249 53 70 71 73 74 82 88 93 95 311 28 54 70 402 03 04 14 27 29 30 37 47 48 50 542 43 44 45 65 75 600 10 20 నుండి 23 27 నుండి 30 35 37 39 41 67 96 705 44 47 59 61 72 85 855 904 05 నుండి 07 09 18 31 44 46 47 48 59 60 62 64 90 98

22036 49 53 73 76 78 82 91 95 97 103 06 08 63 226 32 35 47 49 67 to 71 92 96 464 67 74 82 86 90 95 509 11 14 16 34 53 58 60 62 64 76 77 84 85 91 622 31 39 49 50 58 59 64 65 67 68 75 77 79 86 88 94 97 711 13 18 20 27 28 808 47 906 30 40 47 59 65 71 81 86 96

23010 11 86 90 91 92 98 100 36 70 71 76 83 84 88 89 91 200 48 60 62 75 87 88 92 96 97 98 302 06 నుండి 10 16 27 28 41 43 45 53 54 59 61 62 63 64 86 406 08 14 23 32 43 51 57 59 61 64 67 77 90 564 92 97 601 15 43 46 58 62 730 32 41 45 46 49 55 66 70 74 81 నుం. 84 86 96 810 11 20 22 నుండి 26 29 31 58 66 74 78 79 81 82 83 89 98 900 08 14 16 18 28 40 46 62 71 77 83 99

24001 17 24 28 33 39 40 52 53 58 62 63 70 74 75 78 83 85 86 87 90 103 26 40 43 45 54 55 62 63 67 70 88 89 90 96 97 202 08 14 25 31 48 61 63 67 85 92 307 10 11 16 17 29 34 42 61 70 84 90 91 420 33 34 55 74 543 79 80 88 91 95 600 02 04 05 20 22 23 33 45 47 80 85 96 700 01 06 16 45 53 56 59 60 61 64 72 88 89 90 92 93 98 805 08 14 16 17 18 19 24 25 26 34 84 95 910 22 35 93

25001 03 04 06 08 09 11 13 17 18 20 22 24 31 41 43 46 52 53 56 57 నుండి 62 65 75 84 91 114 28 42 43 46 55 57 214 21 25 26 29 31 38 39 49 50 54 56 59 61 62 84 89 311 13 16 29 31 34 43 64

### థర్డ్ డివిజను

2 3 6 8 10 15 17 18 25 26 29 30 35 38 40 42 44 45 48 50 52 56 69 73 78 82 95 98 99 111 12 17 19 22 35 44 47 48 49 53 58 59 61 68 79 84 96 202 08 13 19 26 33 34 35 37 38 41 42 44 45 49 53 నుండి 57 60 73 74 83 87 89 93 302 07 14 26 32 33 38 42 46 47 51 56 59 64 66 72 74 81 87 91 404 07 10 24 29 30 31 41 46 51 62 66 67 69 77 79 80 81 84 85 90 95 500 06 07 08 09 10 12 13 14 17 19 23 24 25 28 29 30 36 39 40 41 43 46 47 48 49 51 52 53 56 57 58 59 60 64 66 68 70 72 74 76 78 79 80 81 82 83 84 85 87 89 90 91 98 601 12 16 19 20 21 25 26 27 29 31 32 34 35 37 38 39 40 41 42 43 45 46 47 50 54 55 56 57 58 59 60 61 62 63 64 65 68 73 74 76 77 78 79 81 82 83 85 87 88 90 నుండి 96 703 04 05 09 11 12 13 14 18 19 20 21 22 24 25 26 27 28 29 30 32 33 34 37 63 68 69 835 49 69 75 78 905 08 12 17 18 23 26 27 30 31 32 38 40 42 43 44 46 59 60 62 66 67 69 77 83 97

